Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com 10 శుక్రవారం, జనవరి 2025 సంపుటి :2 సంచిక: 108 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-




## ఢిల్లీ ఎన్నికల్లో ఒక్కస్థానం నుంచే పోటీ చేస్తున్నా : కేజ్రీవాల్



**న్యూఢిల్లీ,జనవరి 9 (తెలంగాణ వీణ):**

దేశ రాజధాని ఢిల్లీలో రాజకీయాలు వేడెక్కాయి. మరో నెల రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో.. అధికార, విపక్ష పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ రెండు స్థానాల నుంచి పోటీ చేస్తున్నారంటూ బీజేపీ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. న్యూ ఢిల్లీతోపాటు మరో స్థానం నుంచి కేజ్రీ పోటీ చేయబోతున్నారంటూ బీజేపీ నేతలు పేర్కొంటున్నారు. ఈ ఆరోపణలపై కేజ్రీవాల్ తాజాగా స్పందించారు. బీజేపీ నేతల ఆరోపణలను ఖండించారు. తాను కేవలం ఒక్క స్థానం నుంచే పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. కాగా, న్యూ ఢిల్లీ స్థానం నుంచి కేజ్రీ వరుసగా నాలుగోసారి పోటీకి సిద్ధమయ్యారు. ఈ స్థానం నుంచి కేజ్రీవాల్‌పై బీజేపీ తరపున మాజీ ఎంపీ పర్వేశ్ వర్మ, కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్ పోటీ చేస్తున్నారు. మరోవైపు 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు 67, 62 స్థానాలతో ఆప్ క్లీన్ స్వీప్ చేసింది. హ్యాట్రిక్ విక్టరీతో మూడోసారి అధికారంలోకి రావాలని ఆ పార్టీ భావిస్తున్నది. 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనున్నది. ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.

### మోహన్‌బాబుకు

# సుప్రీంలో ఊరట





### బెయిల్ విచారణ ముగిసేవరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశం

**హైదరాబాద్,జనవరి9(తెలంగాణ వీణ):**

సినీనటుడు, దర్శక, నిర్మాత మంచు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ముందస్తు బెయిల్ పై విచారణ జరుగుతోందని, ఆ విచారణ ముగిసేంతవరకు మోహన్‌బాబును అరెస్ట్ చేయవద్దని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. జర్నలిస్టుపై దాడి కేసులో మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసు నమోదైంది. ఈ కేసుపై ముందస్తు బెయిల్ మంజూరుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. దీంతో ఆయన ముందస్తు బెయిల్ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై గురువారం జస్టిస్ సుధాంశు ధులియా నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో మోహన్‌బాబు ముందస్తు బెయిల్‌పై విచారణ పూర్తయ్యే వరకు ఆయనను అరెస్టు చేయవద్దంటూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. మోహన్ బాబు బెయిల్ కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించారు. జర్నలిస్ట్ పై దాడి కేసులో ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వడానికి తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ మెహన్ బాబు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. తన వయసు 78 ఏళ్లని, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నానని అందుచేత తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ క్రమంలో సుప్రీం కోర్టు నుంచి తనకు సానుకూల తీర్పు వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆయన అనుకున్నట్టుగానే గురువారం విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఈ మేరకు తీర్పు ఇచ్చింది.

### సుప్రీంలో కెటిఆర్‌కు

# చుక్కెదురు

### క్వాష్ పిటిషన్ అత్యవసర విచారణకు నో

### 15న విచారిస్తామన్న చీఫ్ జస్టిస్ ఖన్నా

**న్యూఢిల్లీ,జనవరి9(తెలంగాణ వీణ):**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సుప్రీం కోర్టులో ఊరట లభించలేదు. ఆయన వేసిన క్వాష్ పిటిషన్‌ను శుక్రవారం విచారణకు తీసుకునేందుకు చీఫ్ జస్టిస్ నిరాకరించారు. ఈనెల 15న సుప్రీంలో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై విచారణ జరుగనుంది. 15వ తేదీన విచారణకు లిస్ట్ చేసినందున అదే రోజు విచారిస్తామని సీజే స్పష్టం చేశారు. అప్పటి దాకా కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను విచారించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఫార్ములా ఈ కార్ రేస్ కేసుకు సంబంధించి తెలంగాణ హైకోర్టు... కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన విషయం తెలిసిందే. అలాగే మధ్యంతర ఉత్తర్వులను కూడా హైకోర్టు కొట్టివేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో కేటీఆర్ పిటిషన్‌ను దాఖలు చేశారు.

# ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ



2 లో

## ఫార్ములా కేసులో ముగిసిన

# కెటిఆర్ విచారణ



### ఆరున్నర గంటలపాటు విచారించిన అధికారులు

### నిధుల మళ్లింపుపై ముగ్గురు అధికారుల ఆరా

### విచారణ సమయంలో హాజరైన అడ్వకేట్ రామచంద్రరావు

### రేవంత్ ప్రశ్నలనే ఏసిబి అడిగిందన్న కెటిఆర్

2 లో


## అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం

### బిల్లుకు ఆమోద ముద్ర వేసిన గవర్నర్

### సత్వరం చట్టం అమలకు చర్యలు తీసుకుంటాం

### రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి

2 లో



Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## టిటిడి నిర్లక్ష్యానికి పరాకాష్ట !

తిరుపతిలో దారుణం జరిగింది. వైకుంఠ ఏకాదశి దర్శన టిక్కెట్ల కోసం వచ్చిన ఆరుగురు భక్తులను టిటిడి నిర్లక్ష్యం ఏకంగా వైకుంఠం చేర్చారు. వేలకోట్ల ఆదాయం..వందల్లో ఉద్యోగులు..వేలమంది పోలీసులు.. ఇంతమంది ఉన్నా కనీసం టోకెన్లు సక్రమంగా అందించడం కూడా రాని దౌర్భాగ్యం కనిపించింది. మొన్నటికి మొన్న పుష్ప సినిమా సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్‌లో ఓ మహిళ మృత చెందింది. ఆమె కుమారుడు చావుబతుకుల్లో ఆస్పత్రి బెడ్‌పై పోరాడుతున్నాడు. గతంలో ఆలయాల్లో కూడా తొక్కిసలాట ఘటలను చూశాం. ఇవన్నీ గుణపాఠాలు. ఇలాంటివి చూసినప్పుడు ఎలా ఉండకూడదో నేర్చుకోవాలి. తిరుమల లాంటి ప్రదేశాల్లో మరీ అవసరం. కానీ అలా జరగడం లేదు. సాధారణ రోజుల్లో తొక్కిసలాటలే..పర్వదినాల్లో కూడా అలాగే జరిగితే ఎలా అన్నది ఆలోచన చేయాలి. అయితే వైకుంఠ ద్వార దర్శనం కోసం ముందే టిక్కెట్లు అమ్మడం లేదా, టోకెటన్లు ఇవ్వడం అన్న దౌర్భాగ్యం ఏమిటో అర్థం కాదు. ఇంతగా ప్రచారం చేసి భక్తులను రప్పించి, సరిగా ఏర్పాట్లు చేయకుండా తొక్కిసలాటకు కారణమైన టిటిడి అధికారుల నిర్లక్ష్యం ఏ మాత్రం క్షంతవ్యం కాదు. పోలీసుల ప్రేక్షక పాత్ర ఇక్కడ స్పష్టంగా కనిపించింది. ఇప్పుడు కూడా అదే కనిపించింది. టిటిడి ఛైర్మన్, ఇవో, అదనపు ఇవో ఇలా అనేకమంది నెలరోజుల ముందునుంచే అనేక రకాలుగా సమీక్షలు చేశారు. అట్టహాసం ప్రకటించారు. కానీ జరగాల్సిన నష్టం జరిగింది. వైకుంఠ ఏకాదశి సర్వదర్శన టోకెన్ల జారీలో తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం దారుణమైన ఘటనగానే భావించాలి. టోకెన్ల జారీకి తిరుపతిలోని తొమ్మిది ప్రాంతాల్లో 90 కౌంటర్లు ఏర్పాటు చేయగా... బైరాగిపట్టెడ వద్ద ఈ దారుణం జరిగింది. దైవదర్శనం కోసం వచ్చే భక్తులు రెండు రోజులముందే టోకెన్లు పొందాలని నిబంధన పెట్టడమే దారుణం. అలా కాకుండా తిరుమలలో క్యూలైన్లలో వచ్చిన వారికే దర్శనం కల్పించివుంటే ఈ దారుణం జరిగివుండేది కాదు. తిరుపతిలో టోకెటనలు పొందాలనడమే దారుణం. క్యూలైన్లో ఉన్న భక్తులను ఒక్కసారిగి విడిచిపెట్టడంతో తోపులాట జరిగిందని, ఒకరినినొకరు తోసుకుంటూ పోవడంతో ఈ ఘటన జరిగిందని అక్కడ ఉన్నవారు చెబుతున్నారు. సరిగా భద్రత లేదని 3, 4గురు పోలీసులు ఉన్నారని.. తొక్కిసలాట జరిగినప్పుడు 20 మంది వరకు వచ్చారని తెలిపారు. నాలుగు లైన్లలో ఉన్నవారిని ఒక్కసారి వదలడంతో ఈ సమస్య వచ్చిందని అంటున్నారు. ప్రతి ఏడాది తాము వైకుంఠ ఏకాదశికి తిరుమల వస్తామని, ఇలా జరగడం ఇది మొదటిసారని భక్తులు తెలిపారు. నిజానికి ఆన్‌లైన్‌లో టిక్కెట్లు జారీ చేసినా, లేకుంటే దర్శనం కోసం నేరుగా వచ్చిన వారికి మాత్రమే టోకెన్లు జారీ చేసినా ఈ దుర్ఘటన జరిగివుండేది కాదు. కానీ అలా కాకుండ రెండ్రోజుల ముందే భక్తులు వచ్చేలా చేసి, క్యూలైన్ల వద్ద పడిగాపులు కాచేలా చేయడం ఎంతవరకు సమంజసమో టిటిడి పెద్దలు చెప్పాలి. శ్రీవారిమీద భక్తితో వేలకోట్లు టిటిడికి భక్తులు చెల్లిస్తున్నా విఐపిల సేవలు తరిస్తున్నారు. వారికే దర్శనం విషయంలో పెద్దపీట వేస్తున్నారు. కొండపైనే ఏర్పాట్లు చేసి, టోకెన్లు ఇచ్చి ఉంటే ఈ తొక్కిసలాట జరిగేదికాదు. తిరుపతిలో టిక్కెట్లు ఇవ్వడంతో భక్తుల సంఖ్య పెరిగిందని దానికి తగ్గట్టుగా పోలీసు భద్రత లేదని అరథం అవుతోంది. భక్తులను క్యూలో ఒక్కసారిగి విడిచిపెట్టకూడదని.. ఒక్కొక్క క్యూలైన్ విడిచిపెడితే తొక్కిసలాట జరిగేది కాదని కూటా అంటున్నారు. ఒకటో కంపార్టుమెంట్ నుంచి వదిలితే బాగుండేదని, అలా కాకుండా 4, 5 క్యూలైన్లు విడిచిపెట్టారని దీంతో అంతా ఒకేసారి రావడంతో తోపులాట జరిగిందని భక్తులు తెలిపారు. ఒక్కసారిగా గేట్ తీసినప్పుడు భక్తులంతా తోసుకుని వచ్చారని.. తెలిపారు. పురుషులు కూడా మహిళలు, పిల్లలు ఉన్నారని చూసుకోవడం లేదని తోసుకుంటూ వచ్చారని అర్థం అవుతోంది. నిజానికి శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తుల విషయంలో ఆదినుంచీ టిటిడిది నిర్లక్ష్యమే. వేలమంది వస్తుంటే అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయకుండా..విఐపిలను ప్రసన్నం చేసుకునే పనిలో ఉంటున్నారు. గురువారం అర్ధరాత్రి నుంచి తిరుమలలో వైకుంఠ ద్వారాలు తెరుచుకోనున్నాయి. దీని కోసం టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసిందని చెబుతోంది. తిరుపతిలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో గురువారం తెల్లవారుజామున 5 గంటల నుంచి టోకెన్లను జారీ చేయాలని టీటీడీ యంత్రాంగం తొలుత నిర్ణయించింది. అయితే... బుధవారం మధ్యాహ్నం నుంచే కేంద్రాల వద్దకు భారీగా భక్తులు తరలి రావడం మొదలైంది. రాత్రి 8 గంటలకు ఒత్తిడి మరింత పెరిగింది. క్యూలైన్లలోకి రాత్రి 9 గంటల నుంచి భక్తులను పంపించడం మొదలుపెట్టారు. దీంతో కేంద్రాల వెలుపల నిరీక్షిస్తున్న భక్తులు క్యూలైన్లలో ప్రవేశించడానికి ప్రయత్నించే క్రమంలో తొక్కిసలాటలు జరిగాయి. మరీ ముఖ్యంగా... బైరాగిపట్టెడ, విష్ణు నివాసం, ఇందిరా మైదానం కేంద్రాల వద్ద తొక్కిసలాటలు జరిగాయి. ఈ ఘటనలో ఆరుగురు భక్తులు మృతిచెందగా.. పలువురు గాయపడ్డరు. వారిని రుయా ఆస్పత్రికి తరలించారు. నిజానికి ఇక్కడ భక్తులను అదుపు చేయడానికి అవసరమైన ఏర్పాట్లు కానీ, తగిన పోలీసు సిబ్బంది కానీ లేదని అర్థం అవుతోం. వైకుంఠద్వార దర్శనం టోకెన్ల కోసం పెద్ద సంఖ్యలో భక్తులొస్తారని తెలిసీ.. అందుకు తగ్గట్లు ఎందుకు ఏర్పాట్లు చేయలేదని స్పష్టంగా తెలుస్తోంది. విధుల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత లేకుండా టిటిడి అధికారులు వ్యవహరించారు. ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అందరిపైనా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇకపోతే సాధారణ రోజుల్లో కూడా తిరుమలలో కంపార్టుమెంట్లలో కూచోబెట్టడం, ఒక్కసారిగా వదలడం, తోపులాట జరిగేలా చేస్తున్నారు. తిన్నగా భక్తులు స్వామిని దర్శించుకునే పరిస్థితి లేదు. తిరుమల విధానాల్లో సంస్కరణలు రావాలి. నేరుగా వచ్చే భక్తులు దర్శనం చేసుకునే వెసలుబాటు ఉండాలి. ఆన్‌లైన్‌తో పాటు, ఆఫ్‌లైన్ విధానం బలపడాలి. శ్రీవాణి టిక్కెట్లు పొందిన భక్తులను కూడా క్యూలో తోసేస్తున్నారు. వారు టిక్కుట్లు పొందాక సరైన వసతి కల్పించడం లేదు. వసతి కోసంమరోచోటికి పరుగెత్తాలి. అక్కడ రాజముద్ర వేసుకున్నాక మరోచోటికి పరుగెత్తాలి. ఇలాంటి గందరగోళం లేకుండా సింగిల్ విండో విధానంలో దర్శనం, వసతి టిక్కెట్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి.

మొదటి పేజీ తరువాయి

# ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ

**భువనేశ్వర్,జనవరి 9 (తెలంగాణ వీణ):**

విదేశీ భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించింది. భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాసీ భారతీయ దివస్ సందర్భంగా ఈ రైలును వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఎన్ఆర్ఐ టూరిస్టుల కోసం ఈ రైలును స్టార్ట్ చేశారు. ఢిల్లీలోని నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ నుంచి ఈ రైలు బయలుదేరింది. మూడు వారాల జర్నీ ఉంటుంది. దేశంలోని పలు సంప్రదాయ, మతపరమైన ప్రదేశాలను ఆ రైలు చుట్టివస్తుంది. ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్‌ను.. ప్రత్యేక టూరిస్టు రైలును రూపొందించారు. విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం ఈ టూరిస్టు రైలు కాన్సెప్ట్‌ను డెవలప్ చేశారు. 45 ఏండ్ల నుంచి 65 ఏండ్ల మధ్య ఉన్నవారు ఈ రైలులో ప్రయాణం చేయవచ్చు. తమ చారిత్రాత్మక మూలాలను టచ్ చేసే రీతిలో ఈ రైలు రూట్‌ను క్రియేట్ చేశారు. ఢిల్లీ నుంచి బయలుదేరిన రైలు.. ఆ తర్వాత అయోధ్య చేరుకుంటుంది. అక్కడ నుంచి పాట్నా, గయా, వారణాసి, మహాబలిపురం, రామేశ్వరం, మధురై, కొచ్చి, గోవా, ఎక్తా నగర్(కేవడియా), అజ్మీర్, పుష్కర్, ఆగ్రా పట్టణాలను ఆ రైలు చుట్టువస్తుంది. ఈ రైలులో 156 మంది ప్రయాణికుల ట్రావెల్ చేసే అవకాశం ఉంటుంది. విదేశాంగ శాఖ, భారతీయ రైల్వే, ఐఆర్‌సీటీసీ కలిసి .. ప్రవాసీ రైలును స్టార్ట్ చేశారు. వివిధ దేశాల్లోని భారతీయ ఎంబసీల నుంచి ఈ రైలు ప్రయాణికుల కోసం దరఖాస్తు చేశారు. తక్కువ ఆదాయం ఉన్న వారికి ఈ రైలులో ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నారు. విదేశాంగ శాఖ ప్రకారం.. రైలు టూరుకు చెందిన అన్ని ఖర్చులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఆయా దేశాల నుంచి ఇండియాకు వచ్చే ప్రవాసీల రిటర్న్ విమాన ఖర్చులో 90 శాతం కూడా ప్రభుత్వమే పెట్టుకోనున్నది. ప్రయాణికులు కేవలం 10 శాతం ఛార్జీ మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈ రైలులో టూర్ చేసే వారికి 4స్టార్ హెటల్ అకామిడేషన్ ఇవ్వనున్నారు. రైలు ఆవిష్కరణ గురించి మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఓ ట్వీట్ చేశారు.

# ఫార్ములా కేసులో ముగిసిన కెటిఆర్ విచారణ

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్,జనవరి9(తెలంగాణ వీణ):**

ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ గురువారం ఏసీబీ విచారణకు హాజరు కాగా..దాదాపు ఆరున్నర గంటలపాటు ఎసిబి అధికారులు చేసిన విచారణ ముగింసింది. ఫార్ములా కేసులో నిధుల మళ్లింపుపై కేటీఆర్‌ను విచారించేం దుకు ఏసీబీ అధికారులు ఆయనను నడిపించి విచారణ కోసం తీసుకొచ్చారు. ఈ కేసు దర్యాప్తు అధికారి డీఎస్పీ మజీద్ ఖాన్.. కేటీఆర్‌ను విచారించారు. ఈ విచారణను జాయింట్ డైరెక్టర్ రితిరాజ్ పర్యవేక్షించారు. విచారణను వేరే గది నుంచి చూసేందుకు కేటీఆర్ న్యాయవాది రామచంద్రరావును అనుమతించారు. ఎప్పుడు పిలిచినా విచారణకు హాజరుకావాలని ఏసీబీ అధికారులు సూచించారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో పెద్ద మొత్తంలో నిధుల చెలామణీ, అన్యాయంగా ఆర్థిక లావాదేవీలు జరగడం వివాదంగా మారింది. ఈ వివాదంలో కేటీఆర్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో విచారణకు ఎప్పుడు పిలిచినా కూడా రావాలని ఏసీబీ తెలుపగా, కేటీఆర్ వస్తానని చెప్పారు. కేటీఆర్‌కు ఈ కేసులో అనేక ఆరోపణలు వచ్చాయి, అవి నిరూపించ డానికి ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు. గత కొన్ని రోజులుగా ఈ కేసు చుట్టూ కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. కేటీఆర్‌ను ముగ్గురు ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. అరవింద్ కుమార్, దానకిషోర్ ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఆధారంగా ఈ విచారణ జరగింది. ఫార్ములా ఈ కార్ రేసింగ్ ప్రాజెక్టులో నియమాలను ఉల్లంఘించి రూ.55 కోట్లు ఎఫ్ఈవోకు బదిలీ చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఈ అంశంపై ఏసీబీ కేటీఆర్‌ను విచారించింది. అయితే కేటీఆర్ విచారణ సందర్భంగా న్యాయవాదికి అనుమతి ఇవ్వాలని హైకోర్టు ఇప్పటికే ఆదేశించింది. ఈ ఆదేశం ప్రకారం కేటీఆర్ విచారణను అనుసరించి, న్యాయవాది లైబ్రరీలో కూర్చోవడం ద్వారా ఏసీబీ చర్యలు తీసుకుంది. కేటీఆర్-న్యాయవాది సంభాషణలకు విజిబుల్ డిస్టెన్స్‌లో ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ విచారణ తర్వాత కేటీఆర్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసేందుకు ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ఆఫీస్‌లో విచారించారు. ఆయనను ప్రధాన నిందితుడిగా పేర్కొనడం, స్టేట్‌మెంట్ రికార్డు చేయడం తదితర చర్యలు తీసుకున్నాయి. దీంతో ఈ కేసు విషయంలో తర్వాత ఎలాంటి పరిణామాలు ఉంటాయేనని రాజకీయ వర్గాలతోపాటు అనేక మంది ఆసక్తితో ఉన్నారు. ఏసీబీ విచారణ అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'పూర్తి స్థాయిలో ఏసీబీ విచారణకు సహకరించా. నాకున్న అవగాహన మేరకు ఏసీబీ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పా. విచారణకు ఎప్పుడు పిలిచినా, ఎన్ని సార్లు పిలిచినా వచ్చి సహకరిస్తానని చెప్పా. మళ్లీ ఎప్పుడు పిలుస్తారో తెలియదు. ఇది ఒక చెత్త కేసు. రాజకీయ ఒత్తిడితో మీరు ఏం చేస్తున్నారో కూడా మీకే తెలియడంలేదు, పూర్తిగా అసంబద్ధమైన కేసు అని అధికారులకు చెప్పాను. నాలుగైదు ప్రశ్నలనే 40 రకాలుగా అడిగారు.. కొత్తగా అడిగిందేమీ లేదు. పైసలు పంపాను అని నేనే చెబుతున్నాను.. డబ్బులు వచ్చాయని వాళ్ళు చెబుతున్నారు. ఇందులో అవినీతి ఎక్కడ జరిగిందని అడిగా' అని కేటీఆర్ తెలిపారు. కేటీఆర్ మీడియాతో మాట్లాడుతుండగా డీసీపీ విజయ్‌కుమార్ అభ్యంతరం తెలిపారు. మీడియాతో మాట్లాడితే భయమెందుకని కేటీఆర్.. డీసీపీని ప్రశ్నించారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతుందని, ఇక్కడ మీడియా సమావేశం పెట్టవద్దని సూచించారు. పార్టీ కార్యాలయంలో ప్రెస్‌మీట్ పెట్టుకోవాలన్నారు. మీడియా ప్రతినిధులను పోలీసులు తోసేయడంతో... కేటీఆర్ అక్కడి నుంచి వెళ్లిపోయారు.అయితే పలు రకాల ప్రశ్నలనే 40 విధాలుగా అడిగారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అధికారులు అడిగిన ప్రశ్నలకు తాను చెప్పాల్సినది చెప్పినట్లు కేటీఆర్ తెలిపారు. అంతేకాదు ఈ కేసు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, రేవంత్ చెప్పిన ప్రశ్నలనే అధికారులు అడిగారని కేటీఆర్ అన్నారు. మరోవైపు కేటీఆర్ విచారణ నేపథ్యంలో అరెస్ట్ అవుతారా అని బీఆర్ఎస్ వర్గాలు భయాందోళన చెందాయి.

మొదటి పేజీ తరువాయి

# అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం

**హైదరాబాద్,జనవరి9(తెలంగాణ వీణ):**

'భూ భారతి-2024' చట్టానికి గవర్నర్ ఆమోద ముద్ర వేశారు. దీంతో ఇది చట్టరూపం దాల్చింది. గవర్నర్ ఆమోదం తెలపటంతో వీలైనంత త్వరగా చట్టాన్ని అమల్లోకి తెస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. గవర్నర్ ఆమోదించిన భూ భారతి చట్టం బిల్లు కాపీని సచివాలయంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ మంత్రి పొంగులేటికి అందజేశారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. చరిత్రాత్మక భూ భారతి చట్టాన్ని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆమోదించడంతో వీలైనంత త్వరగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ఈ చట్టాన్ని రూపొందించామని పేర్కొన్నారు. ఇందులో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరి అభిప్రాయాలను క్రోడీకరించి సామాన్యుల సంక్షేమమే ధ్యేయంగా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు వివరించారు. ఈ చట్టానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. డిసెంబర్ 20వ తేదీన భూభారతి బిల్లును తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం డిసెంబర్ 30వ తేదీన గవర్నర్ కార్యాలయానికి భూభారతి బిల్లు చేరింది. ఈరోజు భూభారతి చట్టానికి ఆమోదం తెలుపుతూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. దీంతో త్వరలోనే భూభారతి మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. మార్గదర్శకాలపై సర్కార్ కసరత్తు చేస్తోంది. ఆర్వోఆర్ - 2020 వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేసిందని విమర్శించారు. కొందరికి సేవ చేయడానికి మాత్రమే పరిమితమైన రెవెన్యూ సేవలను అందరికీ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పేర్కొన్నారు. కాగా... ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు చేసి భూభారతి పోర్టల్‌ను ఏర్పాటు చేసింది. ర్వోఆర్-2020ను కూడా పూర్తిగా ప్రక్షాళన చేస్తూ.. ప్రభుత్వం ఈ కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి చట్టం అమల్లోకి రానుంది. గత ఏడాది డిసెంబర్ 18న భూభారతి చట్టం బిల్లును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టగా.. అదే నెల 20, 21 తేదీల్లో శాసనసభ, మండలి ఆమోదం తెలిపింది. ఆపై గర్నవర్‌కు ఈ బిల్లును పంపగా.. ఈరోజు భూభారతికి ఆమోదం తెలిపారు గవర్నర్. భూభారతితో రైతులకు ప్రయోజనం చూకూరుతుందని ఇది వరకే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తెలిపారు. గత ప్రభుత్వంలో కొందరి గుప్పిట్లోనే పరిమితమైన రెవెన్యూ సేవలను గ్రామస్థాయి వరకు విస్తరించడానికి తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. గ్రామాలలో రెవెన్యూ సేవలు అందించేందుకు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించబోతున్నామని, ఇప్పటికే కసరత్తు కొలిక్కి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వ ఆలోచనల కు అనుగుణంగా రెవెన్యూ విభాగం పనిచేయాలన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోందని.. రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువ చేయాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ప్రత్యేక వెబ్‌సైట్‌ను మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన 95శాతం పూర్తయిందని మంత్రి తెలిపారు. జీహెచ్ఎంసీలో 88శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తి అయ్యిందని వివరించారు.

# ఏసీబీ విచారణకు హాజరైన మాజీ మంత్రి కేటీఆర్

## ఫార్ములా-ఈ కారు రేసు ఒక్క రూపాయి అవినీతి జరగలేదు

## రేవంత్‌రెడ్డి హామీలపై నిరంతరం నిలదీస్తాం : కేటీఆర్

**హైదరాబాద్, జనవరి 9 (తెలంగాణ వీణ):**

ఫార్ములా-ఈ కారు రేసు వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. మాజీ ఏఏజీ, న్యాయవాది రామచంద్రరావుతో కలిసి కేటీఆర్ ఏసీబీ ఆఫీస్‌కు వెళ్లారు. అంతకుముందు నందినగర్‌లోని తన నివాసంలో లీగల్ టీమ్‌తో చర్చించారు. అందేవిధంగా ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు. కాగా, కేటీఆర్ ఏసీబీ విచారణకు వెళ్తుండటంతో పార్టీ శ్రేణులు, నాయకులు పెద్ద సంఖ్యలో ఆయన నివాసానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ బిడ్డగా, తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఒక కార్యకర్తగా, కేసీఆర్ సైనికుడిగా స్వచ్ఛమైన మనసుతో, నిర్మలమైన హృదయంతో మరోసారి చెబుతున్నా.. తెలంగాణ ప్రతిష్ట పెంచడానికి, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయం చేయడానికి, హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలపడానికి రాష్ట్ర మంత్రిగా ఎన్నో ప్రయాత్నాలు చేశానన్నారు. అవి ఫలించి హైదరాబాద్, తెలంగాణ భారత దేశంలోనే ఒక ప్రధానమైన నగరంగా ప్రపంచ దృష్టిని ఆకర్షించే స్థాయికి తీసుకొచ్చేలా పనిచేశాం. తొమ్మిదిన్నర పదేండ్ల తమ ప్రభుత్వంలో మా బావమర్దులకు రూ.11 వందల 37 కోట్ల కాంట్రాక్టులు ఇచ్చే దౌర్భాగ్యపు పని చేయలేదని తెలిపారు. మంత్రిగా నేను మంత్రిమండలిలో కూర్చుని నా కొడుకు కంపెనీలకు కాంట్రాక్టులు ఇచుకోలేదని పేర్కొన్నారు. కాంట్రాక్టులు ఇచ్చి ప్రతిఫలంగా ల్యాండ్‌క్రూజర్ కొనుక్కోలేదు. ఆ పనులు రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులు చేశారన్నారు. ఆ చావు తెలివితేటలు, అవినీతి తెలివితేటలు వాళ్లకే ఉన్నాయని పేర్కొన్నారు. నేను రూ.55 లక్షతో ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి పోయి దొరికిపోయిన దొంగను కూడా కాదని తెలిపారు. నేను నిఖార్సయిన తెలంగాణ బిడ్డఅని తేల్చిచెప్పారు. ఏ పనిచేసినా తెలంగాణ కోసం, హైదరాబాద్ ప్రతిష్టను పెంచడానికి చేశానని తెలిపారు. అరపైసా అవినీతి చేయలేదని, చేయబోను అని అన్నారు. కొంత మంది అర్థమై కానివాళ్లు, తెలిసీ తెలియని వాళ్లు, ఏదో కొంత బురదజల్లి తాత్కాలికంగా మీడియా మేనేజ్‌మెంట్ ద్వారా రాజకీయ పబ్బం గడుపుకోవాలనుకునే కాంగ్రెస్ వాళ్లకు చెప్పేదొకటే.. నిజం నిలకడమీద తెలుస్తుందన్నారు. మీరు ఇవ్వాళ జల్లే బురద నన్నుగానీ, మా పార్టీని కానీ ఎట్టి పరిస్థితుల్లో మాదృష్టిని మరల్చలేదన్నారు. మేము మాట్లాడుతూనే ఉంటాం. కొట్లాడుతూనే ఉంటాం. గత ఏడాది కాలంగా విద్యుత్ చార్జీలు పెంచొద్దని కొట్లాడింది బీఆర్ఎస్. లగచర్లలో రైతులను జైల్లో పెడితే అడ్డుకున్నది బీఆర్ఎస్. హైడ్రా పేరుతో ఇండ్లు కూలగొడితే అడ్డుకున్నది బీఆర్ఎస్. ఆరు గ్యారంటీలను అమలు చేయకపోతే అడుగడుగునా నిలదీసింది కేసీఆర్ బృందం. మా దృష్టిని మేం మరల్చం. నామీద కేసుపెట్టి నన్నేదో చేసి దానివల్ల మా పార్టీ క్యాడర్‌ను, నాయకత్వాన్ని నువ్వు దారి మళ్లింపు, దృష్టి మళ్లింపు దిశగా ప్రయత్నం చేస్తానని అనుకుంటున్నవ్ రేవంత్ రెడ్డి. అది నీవల్ల కాదు. ముమ్మాటికీ నువ్విచ్చిన 420 హామీలపై ప్రశ్నిస్తూనే ఉంటాం. ఇదే కాదు ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కొంటాం. న్యాయస్థానాలపై, ఈ దేశంలోని చట్టాల మీద, భారత రాజ్యాంగంపై మాకు సంపూర్ణ గౌరవం, విశ్వాసం ఉన్నది. నువ్వు ఏ ప్రశ్నలన్నా అడుగు సమాధానం మావద్ద ఉంది. ఎందుకంటే మేం నిజాయితీగా ఉన్నాం. నీలాగా లుచ్చా పనులు చేయలేదు, తుచ్ఛపు పనులు చేయలేదు. చేయబోము. నికార్సయిన తెలంగాణ బిడ్డగా.. కేసీఆర్ రక్తం పంచుకుని పుట్టిన కొడుకుగా చెబుతున్నా.. తెలంగాణ కోసం అవసరమైతే చస్తాను తప్ప ఇలాంటి లుచ్చాల ముందు తల వంచను. తప్పకుండా కొట్లాడుతూనే ఉంటా. పోరాడుతూనే ఉండా. తెలంగాణ జయించేదాకా, కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి తెలంగాణ బయటకు వచ్చేదాకా కొట్లాడుతూనే ఉంటా'నని కేటీఆర్ స్పష్టం చేశారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

## బీజేపి తార్నాక డివిజన్ అధ్యక్షుడుగా బండారి ఉపేందర్ యాదవ్

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**



తార్నాక డివిజన్ బీజేపి నూతన అధ్యక్షుడుగా లాలాపేట్ కు చెందిన సీనియర్ నాయకులు బండారి ఉపేందర్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ మాదవరం కాంతారావు నియామకపు పత్రాన్ని అందజేశారు. ఉపేందర్ యాదవ్ గతంలో తార్నాక డివిజన్ యువమోర్చ అధ్యక్షుడిగా ఇతర పదవుల్లో కొనసాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను నియామకానికి కృషి చేసిన కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, మాజీ మేయర్ బండకార్తికరెడ్డి, సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు శ్యామ్ సుందర్ గౌడ్ తధితరులకు కృతజ్ఞతలన్నారు. పార్టీ బలోపేతానికి అందరితో కలిసి పనిచేస్తానని ఉపేందర్ యాదవ్ చెప్పారు.

## బీజేపి మెట్టుగూడ డివిజన్ అధ్యక్షుడుగా కేశ బోయిన ఆదర్శ్ కుమార్

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**



మెట్టుగూడ డివిజన్ బీజేపి నూతన అధ్యక్షుడుగా మెట్టుగూడ దూద్ బావి 8వ నెంబర్ గల్లీకి చెందిన సీనియర్ నాయకులు కేశ బోయిన ఆదర్శ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ మాదవరం కాంతారావు నియామకపు పత్రాన్ని అందజేశారు. ఆదర్శ్ కుమార్ ఓబీసీ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా ఇతర పదవుల్లో కొనసాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను నియామకానికి కృషి చేసిన కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు శ్యామ్ సుందర్ గౌడ్ తధితరులకు కృతజ్ఞతలన్నారు. పార్టీ బలోపేతానికి అందరితో కలిసి పనిచేస్తానని ఆదర్శ్ కుమార్ చెప్పారు.

## దశదినకర్మ కోసం బియ్యం అందజేసిన తాజా మాజీ సర్పంచ్ మంచు కట్ల శ్రీనివాస్

**తెలంగాణ వీణ, చేగుంట**

మెదక్ జిల్లా చేగుంట. మండల కేంద్రానికి చెందిన ఉప్పరి రామచంద్ర%శీ% మరణించిన విషయం తెలుసుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు, వారికి అండగా ఉంటూ తన వంతుగా రామచంద్రం దశదినకర్మ కోసం 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, సోమ వెంకటేష్, మాజీ వార్డ్ నెంబర్ రాజేష్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,



# అంగన్వాడి భవనం పల్లె దవాఖాన భవనాలకు శంకుస్థాపన

**తెలంగాణ వీణప్రతినిధి బొమ్రాస్పెట్**

బొంరాస్పేట్ మండలం బురాన్పూర్ గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి గారి ఆదేశానుసారం అభివృద్ధి పరుగులు పెడుతుంది, కడా (కొడంగల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) అభివృద్ధిలో భాగంగా బురాన్ పూర్ గ్రామానికి అంగన్వాడి భవనము 20 లక్షలు మరియు పల్లె దవాఖాన 20 లక్షలు మంజూరు కావడం జరిగింది. దీనిలో భాగంగానే ఈరోజు అంగన్వాడి భవనం మరియు పల్లె దవాఖాన ను గ్రామ నాయకులు మరియు ఏఈ సురేందర్ రెడ్డి గారుకలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ భవనాల మంజూరు పట్ల స్థానిక నేతలు ప్రజలు హర్షం వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడిసింగాపురం భీమయ్యగౌడ్ జట్టూరి అనంతయ్య, రాచూరి రాజేశ్వర్, కాన్కుర్తి వెంకటయ్య, పోలేపల్లి గోపాల్, మాజీ ఎంపీటీసీ కామనిపల్లి రాములు, మాటూరు బందప్ప కాన్కుర్తి చిన్న నర్సింలు, కోట్ల నారాయణ, కుదురుమళ్ళవెంకటరాములు గౌడ్, నాచారం కిష్టయ్య ,గడ్డమీది రాజు,




నీరటి అనంతయ్య, బ్యగారి నరసింహులు, గడిసింగాపురం సుదర్శన్ గౌడ్, లు పాల్గొనడం జరిగింది

## సత్యవతి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి

**జూలూరుపాడు, జనవరి 9 తెలంగాణ వీణ**

జూలూరుపాడు హైస్కూల్లో (పీఈటీగా) పనిచేసిన సున్నం రామకృష్ణ చారి సతీమణి సత్యవతి అనారోగ్య కారణం చేత మరణించిన విషయం తెలుసుకొని అక్కడికి వెళ్ళి వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్వినేని పుల్లారావు, తెలంగాణ ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, యల్లంకి చిన్న నాగేశ్వరరావు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



## నూతన డివిజన్ అధ్యక్షుడి ఆదర్శ్ కుమార్ ఘన సన్మానం చేసిన దేవుడు కుమార్

**తెలంగాణ వీణ, హైదరాబాద్....**

సికింద్రాబాద్ మెట్టుగూడ డివిజన్ నూతన అధ్యక్షులుగా నియమితులైన కేశ బోయిన ఆదర్శ్ కుమార్ ను డివిజన్ బిజెపి నాయకులు దేవుడు కుమార్, ఎస్. మహేష్ మాదిగ, అంజన్న, టైలర్ శ్రీను, శ్రీనివాస్ తదితరులు అధ్యక్షునికి పుష్ప గుచ్చాన్ని అందజేసి అభినందనలు తెలిపారు.



## షెటర్లకు అనుమతులు ఎక్కడ ?

### అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు...

### పట్టించుకోని అధికారులు...

**తెలంగాణవీణ, కాప్రా**

కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ పరిధిలో నాలా సమీపంలోనే షెటర్ల నిర్మాణం కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వెలుస్తున్న నిర్మాణాల పట్ల అధికారులు ఏలాంటి చర్యలు చేపట్టడం లేదనే విమర్శలున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు కుమ్మక్కై అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపనలు వినిపిస్తున్నాయి. సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న నిర్మాణాలపై పర్యవేక్షణ లొపించడంతో నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపడుతున్నారనీ, ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందజేసిన అయిత పరంజ్యోతి

**తెలంగాణ వీణ చేగుంట**

దశదినకర్మ కోసం బియ్యం అంద చేసిన అయిత పరంజ్యోతి, చేగుంట. మండల కేంద్రానికి చెందిన ఉప్పరి రామచంద్ర%శీ% మరణించిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి రామచంద్రం దశదినకర్మ కోసం 50 కేజీల బియ్యం అందజేశారు. రామచంద్రం మరణించిన రోజు ఖర్చుల నిమిత్తం మూడు వేల రూపాయలు అందజేసిన పరంజ్యోతి దశదిన కర్మ కోసం 50 కిలో బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతి తో పాటు సొసైటీ డైరెక్టర్ రఘురాములు బాసం రాజుశెట్టి, లక్ష్మణ్,రాము,ఉప్పరి సూరి,ఉప్పరి సురేందర్,ఉప్పరి మహేష్, ఉప్పరి రవీందర్, శ్రీనివాస్, ఆంజనేయులు, ప్రవీణ్, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు,,



## జెపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఫాతిమా షేక్ జయంతి వేడుకలు

**జూలూరుపాడు జనవరి 9 తెలంగాణ వీణ**

గురువారం జూలూరుపాడు మండల కేంద్రంలోని జె పి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఫాతిమా షేక్ జయంతిని ఘనంగా నిర్వహించి, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జెపిఆర్ ఫౌండేషన్ స్థాపకులు ఇడుపుల రాజు మాట్లాడుతూ సమాజ మార్పు కోసం నిరంతరం పరితపించారని,మహిళా ఉద్ధరణకు ప్రముఖ పాత్ర పోషించిన గొప్ప సమాజ సేవకురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల కార్యదర్శి మాడుగుల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ నాయకులు షేక్ సమీర్ , బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు షేక్ సయ్యద్ , శంకర్, వెంకట్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## క్యాలెండర్ ను ఆవిష్కరించిన విద్యాధికారి నీరజ

**తెలంగాణ వీణ, చేగుంట**

చేగుంట మండల క్యాలెండర్ ను చేగుంట ఎంఈవో నీరజ మేడం గారు ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షుడు జింక అశోక్ జిల్లా కోశాధికారి శ్రీనివాస్ మండల బాధ్యులు రాజశేఖర్, నరేష్, రాజశేఖర్, రంజిత్, రామచంద్రం, రాధవేంద్ర ప్రసాద్, నాగరాజు , కిషన్, రమేష్ , వసంత, మల్లికార్జున , తరులు పాల్గొన్నారు,






## చింంచిచాల్సిన అవసరం లేదు..

### సత్యం మీవైపే ఉంది : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్,జనవరి 9 (తెలంగాణ వీణ):**

కేటీఆర్ గారూ.. ఏసీబీ కేసులో చింతించాల్సిన పని లేదు.. సత్యం మీ వైపే ఉందని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ మొబిలిటీ వ్యాలీ కోసం మీరు విత్తనం నాటారు. ఇది మిలియన్ల డాలర్ల పెట్టుబడిని తీసుకువచ్చేది, తెలంగాణ యువతకు వేల ఉద్యోగాలను సృష్టించేది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రతీకారంతో మత్తులో ఉన్న రేవంత్ రెడ్డి, అజ్ఞానంతో తెలంగాణ రాబరీ వ్యాలీ కోసం విత్తనాలు నాటడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. తెలంగాణను పట్టపగలే అతని కుటుంబం, అనుచరులు దోచుకోవచ్చు. సత్యానికి, అబద్ధానికి మధ్య జరుగుతున్న యుద్ధం ఇది. విషానికి, విజన్‌కు మధ్య జరిగే పోరాటం ఇది. చరిత్ర ఎల్లప్పుడూ నిజం వైపే ఉంటుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.

## 13 నుంచి సిఎం రేవంత్ విదేశీ పర్యటన

### అనుమతించిన ఎసిబి కోర్టు

**హైదరాబాద్,జనవరి9(తెలంగాణ వీణ):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు తెలంగాణ ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. జనవరి 13 నుంచి 23 వరకు విదేశీ పర్యటనకు వెళ్లేందుకు కోర్టు అనుమతించింది. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి తన పాస్‌పోర్టును కోర్టుకు అప్పగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కోర్టును అభ్యర్థించారు. బ్రిస్బేన్, దావోస్, ఆస్ట్రేలియా, సింగపూర్, స్విట్జర్లాండ్ పర్యటనలకు వెళ్లాల్సి ఉందని కోర్టుకు తెలిపారు. ఇందుకోసం ఆరు నెలల పాటు తన పాస్‌పోర్టు ఇవ్వాలని కోరారు. రేవంత్ రెడ్డి అభ్యర్థనను అంగీకరించిన న్యాయస్థానం.. జులై 6లోగా పాస్‌పోర్టును తిరిగి అప్పగించాలని ఆదేశించింది.

## గర్ల్‌ఫ్రెండ్ కోసం గ్యాంగ్‌స్టర్ 12 కార్లతో స్టంట్

### వైరల్ అవుతున్న వీడియో

**కాన్పూర్, జనవరి 9 (తెలంగాణ వీణ):**

గర్ల్‌ఫ్రెండ్ బర్త్‌డే సందర్భంగా.. యూపీలోని గ్యాంగ్‌స్టర్ అజయ్ థాకూర్.. బ్లాక్ కార్లతో స్టంట్ చేశాడు. 12 నలుపు రంగు కార్లతో అతను తన గర్ల్‌ఫ్రెండ్ బర్త్‌డేను సెలబ్రేట్ చేసుకున్నాడు. ఆ కార్లకు బ్లాక్ ఫిల్మ్ వేసి, నెంబర్ ప్లేట్లు లేకుండా.. కాన్పూర్ సిటీలో హంగామా చేశాడు. అంతేకాదు సిటీలోని డీసీపీ ఆఫీసు వద్ద గట్టిగా హారన్లు కూడా మోగించాడు. గ్యాంగ్‌స్టర్ అజయ్ థాకూర్‌పై 30 క్రిమినల్ కేసులు ఉన్నాయి. నల్లరంగు కార్ల వీడియో వైరల్ కావడంతో అతన్ని అరెస్టు చేశారు. ఆదివారం రోజు తన గర్ల్‌ఫ్రెండ్‌ను కారులో ఎక్కించుకుని.. కాన్వాయ్‌ను తీసుకెళ్లాడు. ఆ కాన్వాయ్ కార్లను నిర్లక్ష్యంగా నడిపించారు. వాటితో స్టంట్స్ కూడా చేశారు. ఆ కార్లలో అక్రమ ఆయుధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కాన్వాయ్‌లో ఏ ఒక్క కారుకు కూడా నెంబర్ ప్లేట్ లేదు. రెండింటికి మాత్రం సైరన్లు ఉన్నాయి. ఓ కారుకు ఉన్న జెండా స్పష్టంగా లేదు. పాదాచారులకు ఇబ్బంది కలిగే రీతిలో కాన్వాయ్‌లోని వాహనాలు దూసుకెళ్లినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అయితే అజయ్ థాకూరే కార్ల స్టంట్‌కు చెందిన వీడియోను ఆన్‌లైన్‌లో పోస్టు చేశాడు. దీంతో సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వచ్చాయి. మంగళవారం ఆ గ్యాంగ్‌స్టర్‌ను అరెస్టు చేశారు. అతనిపై రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. రిజిస్టర్ కాని వాహనాలతో స్టంట్ చేసినట్లు గుర్తించామని డీసీపీ ఆశిష్ శ్రీవాత్సవ తెలిపారు. ఆ కార్ల ఓనర్లను గుర్తించే పనిలో ఉన్నామన్నారు. వాహనాల చట్టం ఆధారంగా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు.



## ఈనెలలోగా పౌర స్మృతి బిల్లును పాస్ చేస్తాం

### : సీఎం పుష్కర్ సింగ్ థామి

**బరేలీ, జనవరి 9 (తెలంగాణ వీణ):**

ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఈ నెల నుంచే ఉమ్మడి పౌర స్మృతి అమలు కానున్నది. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర సీఎం పుష్కర్ సింగ్ థామి తెలిపారు. యూపీలోని బరేలీలో జరినగి ఓ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. 29వ ఉత్తరయాని మేళాను సీఎం థామి ప్రారంభించారు. 2024, ఫిబ్రవరి ఏడవ తేదీన ఉత్తరాఖండ్ రాష్ట్రం ఉమ్మడి పౌర స్మృతి బిల్లును పాస్ చేసింది. ఆ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం వెంటనే దక్కింది. ఆ తర్వాత మార్చి 12, 2024లో నోటిఫికేషన్ జారీ చేశారు. ఉమ్మడి పౌర స్మృతి 2024 చట్టాన్ని రూపొందించారు. జనవరి 2025 నుంచి ఆ చట్టాన్ని పూర్తిగా అమలు చేయనున్నట్లు చెప్పారు. యూసీసీ అమలు కోసం ప్రత్యేక పోర్టల్, మొబైల్ యాప్ డెవలప్ చేశారు.



# క్షతగాత్రులకు మంత్రి సత్యకుమార్ పరామర్శ

### మొత్తం ఆరుగురే చనిపోయారని వెల్లడి

### ఘటనకు బాధ్యులపై కఠినచర్యలు తప్పవని హెచ్చరిక

**తిరుపతి,జనవరి 9(తెలంగాణ వీణ):**

ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తిరుపతి తొక్కిసలాట బాధితులను పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుపతి తొక్కిసలాట ఘటన బాధాకరమన్నారు. మృతుల సంఖ్యపై స్పష్టత ఇచ్చారు. 'చిన్న చిన్న దెబ్బలు తగిలిన అందరూ కోలుకుంటున్నారు.. ఒక వ్యక్తి కి ఫాక్చర్ గాయాలు ఉన్నాయి.. తొక్కిసలాట లో ఐదుగురు చనిపోయారు.. క్యూ లైన్ లో అస్వస్థత కు గురై ఒకరు చనిపోయారు.. మృతి చెందిన ఆరుగురు మినహా , తీవ్ర గాయాలు ఎవరికి లేవు.. స్విమ్స్ లో 29 మందికి ఇప్పటికీ చికిత్స అందిస్తున్నారు.. జరిగిన ఘటన వెనుక ఎవరి నిర్లక్ష్యం ఉన్నా కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. తిరుపతిలో తొక్కిసలాట ఘటనలో ఆరుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. క్షతగాత్రులు పద్మావతి వైద్య కళాశాలలో చికిత్స పొందుతున్నారు. వారిని ఈవో శ్యామలరావు పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తొక్కిసలాట ఘటన దురదృష్టకరమన్నారు. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారని.. 41 మందికి గాయాలయ్యాయని తెలిపారు. ప్రస్తుతం విచారణ జరుగుతోందని పేర్కొన్నారు. డీఎస్పీ గేట్లు తెరవడం వల్లే ఘటన జరిగినట్లు ప్రాథమికంగా తేలినట్లు చెప్పారు. విచారణ తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. 'ప్రాథమిక చికిత్స అనంతరం కొందరిని వైద్యులు డిశ్చార్జి చేశారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వారికి చికిత్స జరుగుతోంది.' అని వెల్లడించారు. ఇదిలా ఉండగా..మంత్రులు అనిత.. ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్ రుయా ఆసుపత్రిలోని మార్చురీ వద్దకు చేరుకున్నారు. ఈ ఘటనకు దారి తీసిన పరిస్థితులను కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ సుబ్బరాయుడు వారికి వివరించారు. బాధితులను మంత్రులు పరామర్శించారు. కుటుంబీకులను కోల్పోయిన బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

## నిజ్జర్ హత్య కేసులో నలుగురికి ఊరట

### బెయిల్ మంజూరు చేసిన కోర్టు

**న్యూఢిల్లీ,జనవరి 9(తెలంగాణ వీణ):**

ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య ఘటనలో అరెస్టయిన నలుగురికి బెయిల్ మంజూరయ్యింది. ఈ హత్యా ఘటన తరవాత భారత్, కెనడా ల మధ్య దౌత్య విభేదాలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ కేసుపై దర్యాప్తు చేపట్టిన టొరంటో పోలీసులు.. గతేడాది నలుగురు భారతీయులను నిందితులుగా పేర్కొంటూ అరెస్టు చేశారు. తాజాగా వారికి బెయిల్ మంజూరైంది.నిజ్జర్ కేసు లో ఫస్ట్ డిగ్రీ అభియోగాలపై కరణ్ బ్రార్, కమల్ ప్రీత్ సింగ్, కరణ్ ప్రీత్ సింగ్, అమర్‌దీప్ సింగ్‌ను గతేడాది మే నెలలో కెనడా పోలీసులు అరెస్టు చేశారు. భారత్‌కు చెందిన వీరిలో ముగ్గురు ఎడ్మంటర్ ప్రాంతంలో నివసిస్తుండగా.. అమర్‌దీప్ బ్రాంప్టన్ వాసి. గత కొన్ని నెలలుగా జైల్లో ఉన్న వీరికి కెనడాలోని దిగువ కోర్టు తాజాగా బెయిల్ మంజూరుచేసింది. అనంతరం ఈ కేసు విచారణను బ్రిటీష్ కొలంబియా సుప్రీంకోర్టుకు బదిలీ చేస్తున్నట్లు తెలిపింది. దీనిపై ఫిబ్రవరి 11న తదుపరి విచారణ జరగనుంది. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ 2023 జూన్‌లో బ్రిటిష్ కొలంబియాలోని సర్రే ప్రాంతంలో హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ ఘటన వెనక భారత ఏజెంట్ల హస్తం ఉందంటూ అప్పట్లో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఈ ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. వాటిని సమర్థించే ఆధారాలు ఇవ్వాలని.. ఆ తర్వాతే తదుపరి చర్యలు తీసుకుంటామని పలుమార్లు స్పష్టంగా చెప్పింది. అయినప్పటికీ కెనడా మాత్రం ఆరోపణలు చేయడం మానలేదు. ఈక్రమంలోనే నిజ్జర్ హత్య కేసు అనుమానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మ పేరును చేర్చడంతో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ పరిణామాల నేపథ్యంలో సంజయ్‌వర్మ సహా ఆ దేశంలోని మన దౌత్యవేత్తలను భారత్ వెనక్కి రప్పించింది. అదే సమయంలో దిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించాలన్న నిర్ణయం తీసుకుంది. దీంతో ఒట్టావా కూడా మన దౌత్యవేత్తలపై బహిష్కరణ వేటు వేసింది.

## తిరుపతి ఘటనలో నిర్లక్ష్యానికి మూల్యం

### డిఎస్పీ రమణకుమార్...గోశాల డైరెక్టర్ హరనాథ్‌రెడ్డిలపై వేటు

### ఎస్పీ సుబ్బరాయుడు, జేఈవో గౌతమి, సీఎస్‌వో శ్రీధర్‌ల బదిలీ

### ఇవో సహా అధికారుల తీరుపై సిఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం

**తిరుపతి,జనవరి9(తెలంగాణ వీణ):**

తిరుపతి తొక్కిసలాట ఘటనకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనపై తితిదే పరిపాలన భవనంలో సీఎం చంద్రబాబు సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడారు. 'డీఎస్పీ రమణ కుమార్ బాధ్యత లేకుండా పనిచేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన రమణ కుమార్, గోశాల డైరెక్టర్ హరనాథ్‌రెడ్డిని సస్పెండ్ చేశాం. ఎస్పీ సుబ్బరాయుడు, జేఈవో గౌతమి, సీఎస్‌వో శ్రీధర్‌ను తక్షణమే బదిలీ చేస్తున్నాం. ఘటనపై న్యాయ విచారణ జరిపిస్తాం అని ప్రకటించారు. తితిదే ద్వారా మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తాం. మృతుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం ఇస్తాం. తిమ్మక్క, ఈశ్వరమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. వారికి రూ.5 లక్షల చొప్పున సాయం చేస్తాం. గాయపడిన 33 మందికి ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున పరిహారం అందిస్తాం. బాధలో ఉన్నప్పటికీ స్వామివారి దర్శనం చేసుకోవాలనే సంకల్పం వారిలో ఉంది. 35 మందికి శుక్రవారం వైకుంఠ ద్వార దర్శనం చేయిస్తాం' అని చంద్రబాబు తెలిపారు. ఇకపోతే తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి టోకెన్ల జారీ కౌంటర్ల వద్ద జరిగిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది.. ఈ ఘటనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జీర్ణించుకోలేకపోతున్నారు.. ఘటనపై ఆరా తీసినప్పటి నుంచి సమీక్ష సమావేశం వరకు అధికారులపై తీవ్రస్థాయిలో మండిపడుతూనే ఉన్నారు.. టోకెన్ల కోసం వచ్చి తొక్కిసలాటలో ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం.. ఇంకా కొందరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతుండగా.. బాధితులను పరామర్శించిన సీఎం చంద్రబాబు.. ఆ తర్వాత టీటీడీ పరిపాలన భవనంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు..

# ఘటనా ప్రాంతాన్ని సందర్శించిన పవన్

### ప్రమాద వివరాలు తెలిపిన అధికారులు-స్విమ్స్‌లో క్షతగారులకు డిప్యూటి సిఎం పరామర్శ

**తిరుపతి,జనవరి9(తెలంగాణ వీణ):**

వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల పంపిణీ కేంద్రాల వద్ద జరిగిన తొక్కిసలాటలో భక్తులు మృతి చెందిన నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తిరుపతి చేరుకున్నారు. బైరాగిపట్టెడలోని పద్మావతి పార్క్‌కు చేరుకున్న డిప్యూటీ సీఎం.. తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోయిన ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును జేసీ శుభం బన్సల్, డీఎస్పీ చెంచుబాబు పవన్‌కు వివరించారు. భక్తులను ఎందుకు ఒకేసారి క్యూలైన్లలోకి వదలాల్సి వచ్చిందని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. హైవేకు దగ్గరగా ఉండటంతో భక్తులు పెద్ద ఎత్తున పద్మావతి పార్క్‌కు వచ్చారని అధికారులు వివరించారు. టోకెన్ల కోసం తరలి రావడంతో తొక్కిసలాట జరిగి ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. దీంతో టోకెన్ల జారీ కౌంటర్ల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. మరోవైపు.. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు, రాజకీయ నేతలు ఇలా.. బాధితులను పరామర్శిస్తున్నారు.. తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోవడంతో, ఆ ప్రాంతాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యక్షంగా పరిశీలించారు .. ప్రమాదం జరిగిన తీరును, కారణాలను జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డీఎస్పీ చెంచుబాబు, చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలను అడిగి తెలుసుకున్నారు.ఆ తర్వాత.. స్విమ్స్‌కు వెళ్లిపోయిన పవన్ కల్యాణ్.. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు..

# చరిత్రలో చూడని ఘోరం ఇది

ఖచ్చితంగా ప్రభుత్వం చేసిన హత్యలే

తిరుపతి ఘటనలో ూ

చంద్రబాబు నిర్లక్ష్యం నిజం

భజన పరుల కారణంగానే

తిరుపతి ఘటన

ఛైర్మన్, ఇవో తదితరులపై

చర్యలు తీసుకోవాలి


సనాతన సంరక్షకుడు ఏంచేస్తున్నారు

పవన్ కళ్యాణ్ తదితరులపై

రోజా విసుర్లు

**తిరుపతి,జనవరి 9(తెలంగాణ వీణ):**

తిరుమల చరిత్రలో ఎప్పుడూ జరగని ఘోరం చూశామని మాజీ మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. చంద్రబాబు అసమర్థత ఈ ఘటనతో స్పష్టమైందని విమర్శిచారు.. ఘటనకు కారణమెవరో కనుక్కోకుండా నీతి మాలిన రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.. అధికారులను, టీటీడీ బోర్డును ఎవరు పెట్టారని ప్రశ్నించారు.. భక్తులకు సర్వీస్ చేయాలన్న ఉద్దేశ్యం ఎవరికి లేదన్నారు.. అధికారులు చంద్రబాబు దగ్గర భజన చేస్తూ తిరుగుతూ భక్తులను గాలికి వదిలేశారని విమర్శించారు.. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటనకు ఎవరు బాధ్యులో తేల్చాలని డిమాండ్ చేశారు. అసమర్ధ టీటీడీ ఛైర్మన్, ఎస్పీ, కలెక్టర్ వలనే ఈ పరిస్థితి వచ్చిందని.. వీరు ఎవరికీ భక్తి లేదన్నారు. చంద్రబాబు భజనే వీరికి ముఖ్యమంటూ విరుచుకుపడ్డారు. పోలీసులను చంద్రబాబు సేవలో పెట్టారని.. వచ్చిన భక్తులకు కనీసం సౌకర్యాలు కూడా కల్పించలేదని ఆరోపించారు. ఇది ప్రభుత్వం చేసిన హత్యలే అని.. అందరిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. హీరో అల్లు అర్జున్‌కు సంబంధం లేకుండా తొక్కిసలాట జరిగితే ఆయనపై కేసు పెట్టారని.. మరి తిరుపతి ఘటనలో చంద్రబాబు నుంచి బీఆర్ నాయుడు, ఎస్పీలపై కేసులు పెట్టాలన్నారు. గత ఏడాది వైసీపీ హయాంలో ఎలా చేశామో అందరూ చూశారన్నారు. భక్తులకు కనీస సదుపాయాలు లేవు.. ఘటనకు నిర్లక్ష్యం కారణం కాదు.. ఇవి ప్రభుత్వం చేసిన హత్యలు.. తెలంగాణలో చూసాం.. ఓ ఘటనలో మహిళ చనిపోతే అల్లు అర్జున్ పై కేసు పెట్టారు.. ఈ ఘటనలో చంద్రబాబు నుంచి క్రింది స్థాయి అధికారులు బాధ్యత వహించాలి.. ఘటనను ప్రమాదవశాత్తూ జరిగిన ఘటనలా కేసులు నమోదు చేశారు.. విజయవాడ హైందవ శంఖారావంలో చెప్పారు.. హిందువులను కాపాడాలని చెప్పారు.. ఇప్పుడు ఆ పీఠాధిపతులు ఏమయ్యారు.. తిరుమల లడ్డుపై బీజేపీ, టీడీపీ నేతలు ఎన్ని మాట్లాడారో అందరూ చూశారు.. మీరు చేస్తే



కరెక్టు.. మరొకరు చేస్తే తప్పు అన్నట్లు చేస్తున్నారు.. ప్రధాని మోడీకి ఒకటే విజ్ఞాపన చేస్తున్నా.. బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. సనాతన యోధుడు ఈ ఘటనకు ఏ ప్రాయశ్చిత్తం చేస్తారు.. చంద్రబాబుతో రాజీనామా చేయిస్తారా.. మీరు చేస్తారా.. అంటూ పవన్ కళ్యాణ్‌పై విమర్శలు గుప్పించారు. హోం మంత్రి కేవలం ఇతరులను తిట్టడానికి తప్ప లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేయటానికి పనికి రావటం లేదు.. తొక్కిసలాటకు కారణమైన బాధ్యుతలపై క్రిమినల్ కేసులుపెట్టి లోపలేయాలి.. చంద్రబాబు పబ్లిసిటీ పిచ్చి వల్ల గోదావరి పుష్కరాల్లో 29 మంది ప్రాణాలు కోల్పోయారు.. ఘటనకు నిర్లక్ష్యం కారణం కాదు.. ప్రభుత్వం చేసిన హత్యలు.. చంద్రబాబు వైఫల్యం, అసమర్ధత వల్లే ఇంతమంది చనిపోయారు.' అని మాజీ మంత్రి రోజా వ్యాఖ్యానించారు.చంద్రబాబు అసమర్ధ పాలనకు నిదర్శనంగా తిరుపతి ఘటన ఉందని మాజీ మంత్రి ఆర్కే రోజా వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ కూడా దీనిపై స్పందించాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దారుణాలు జరుగుతున్నాయని అంటూ కామెంట్స్ చేశారు. సనాతన యోధుడిని అని చెప్పుకునే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నారని నిలదీశారు. కూటమి ప్రభుత్వం ఆరుగురిని చంపేసిందని.. ఎవరి నిర్లక్ష్యం వలన జరిగిందో తేల్చాలన్నారు. అందరిపై కేసులు పెట్టించుకుని విచారణ జరిపించుకోవాలని అన్నారు. చంద్రబాబు లెగ్ మహిమ వలన ఎప్పుడూ జనాల చావులు తప్పటం లేదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.గోదావరి పుష్కరాల సమయంలో 29 మంది చనిపోయారని.. విజయవాడలో వరదల వలన 60 మంది చనిపోయారని.. అదంతా చంద్రబాబు ప్రభుత్వం నిర్లక్ష్యం వలనే అంటూ ఆరోపణలు గుప్పించారు. అయినా సరే ఈ పాలకులకు బాధ అనిపించటం లేదన్నారు.

# ఇస్రో స్పేడెక్స్ మిషన్‌లో ఆ ప్రక్రియ మళ్లీ వాయిదా

**న్యూఢిల్లీ,జనవరి 9 (తెలంగాణ వీణ):**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చేపట్టిన స్పేడెక్స్ మిషన్‌లో వ్యోమనౌకల అనుసంధాన ప్రక్రియ మళ్లీ వాయిదాపడింది. ఇస్రో ఇటీవల రీషెడ్యూల్ చేసిన ప్రణాళిక ప్రకారం.. ఈ ప్రక్రియ ఇవాళ ఉదయం 8 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. అయితే ఉపగ్రహాల మధ్య దూరం ఊహించిన దానికంటే ఎక్కువగా ఉండటంతో అనుసంధాన ప్రక్రియను మరోసారి వాయిదా వేసినట్లు ఇస్రో ప్రకటించింది. ఇస్రో రెండు ఉపగ్రహాల మధ్య దూరాన్ని 500 నుంచి 225 మీటర్లకు తగ్గించేందుకు ఓ ప్రయోగం నిర్వహించింది. అయినా రెండు శాటిలైట్స్ మధ్య దూరం ఊహించిన దానికంటే ఎక్కువగా ఉండటంతో మరోసారి స్పేడెక్స్ డాకింగ్‌ను వాయిదా వేసింది. ఈ విషయాన్ని ఇస్రో తన సోషల్ మీడియా ప్లాట్?ఫామ్ ఎక్స్ ద్వారా వెల్లడించింది. ప్రస్తుతం రెండు ఉపగ్రహాలు సురక్షితంగా ఉన్నాయని తెలిపింది. అయితే ఈ డాకింగ్?ప్రక్రియ రీషెడ్యూల్ తేదీని మాత్రం ప్రకటించలేదు. మొదట స్పేడెక్స్ మిషన్‌లో డాకింగ్ ప్రక్రియను జనవరి 7న నిర్వహించేందుకు ఇస్రో ప్లాన్ చేసింది. అయితే మిషన్‌లో కొన్ని సాంకేతిక అవరోధాలు తలెత్తడంతో జనవరి 9వ తేదీకి రీషెడ్యూల్ చేసింది. ఇవాళ కూడా డాకింగ్ సాధ్యపడకపోవడంతో మరోసారి రీషెడ్యూల్ చేయాల్సి వచ్చింది. కాగా ఇస్రో 2024 డిసెంబర్ 30న రాత్రి 10:00:15 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పేడెక్స్) ప్రయోగాన్ని చేపట్టింది.



# జిహెచ్ఎంసి వద్ద కంట్రాక్టర్ల మెరుపు ధర్నా

## బకాయిల చెల్లింపు కోసం డిమాండ్-పెట్రోల్ పోసుకుని కొందరు ఆత్మహత్యాయత్నం

### కంట్రాక్టర్లతో చర్చించిన కమిషనర్ ఇలంబర్తి

**హైదరాబాద్,జనవరి9(తెలంగాణ వీణ):**

హైదరాబాద్ మహానగర పాలక సంస్థ జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట బల్దియా కాంట్రాక్టర్లు మెరుపు ధర్నాకు దిగారు. గురువారం ఉదయం కాంట్రాక్టర్లంతా ధర్నాకు దిగారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలంటూ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే తమకు రావాల్సిన బకాయలు రూ. 1100 కోట్లు చెల్లించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆ క్రమంలో ఓ కాంట్రాక్టర్.. ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పూనుకొన్నాడు. అక్కడే ఉన్న సహచర కాంట్రాక్టర్లు.. అతడి ప్రయత్నాన్ని అడ్డుకొన్నారు. దీంతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జీహెచ్ఎంసీ బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల బాధతో కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారనీ ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ కాంట్రాక్టర్లు ఆందోళనకు దిగారు. కార్యాలయం ప్రధాన ద్వారం ముందు బైఠాయించిన కాంట్రాక్టర్లు.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏడాదిగా బిల్లులు చెల్లించడం లేదని కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డారు. ఇంతలోనే ఉన్నట్టుండి ఇద్దరు కాంట్రాక్టర్లు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశారు. తోటి కాంట్రాక్టర్లు వారిని అడ్డుకుని పెట్రోల్ బాటిళ్లను లాగేసుకున్నారు. అప్రమత్తమైన జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి.. కాంట్రాక్టర్లను చర్చలకు పిలిచారు. పెండింగ్ బిల్లులపై కమిషనర్ ఇలంబర్తి.. కాంట్రాక్టర్లతో చర్చలు జరిపారు. పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన కాంట్రాక్టర్లను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వారిద్దరి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. కాంట్రాక్టర్ల ఆందోళనల నేపథ్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# సత్యం మీవైపే ఉంది : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్,జనవరి 9 (తెలంగాణ వీణ):**

కేటీఆర్ గారూ.. ఏసీబీ కేసులో చింతించాల్సిన పని లేదు.. సత్యం మీ వైపే ఉందని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ మొబిలిటీ వ్యాలీ కోసం మీరు విత్తనం నాటారు. ఇది మిలియన్ల డాలర్ల పెట్టుబడిని తీసుకువచ్చేది, తెలంగాణ యువతకు వేల ఉద్యోగాలను సృష్టించేది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రతీకారంతో మత్తులో ఉన్న రేవంత్ రెడ్డి, అజ్ఞానంతో తెలంగాణ రాబరీ వ్యాలీ కోసం విత్తనాలు నాటడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. తెలంగాణను పట్టపగలే అతని కుటుంబం, అనుచరులు దోచుకోవచ్చు. సత్యానికి, అబద్దానికి మధ్య జరుగుతున్న యుద్ధం ఇది. విషానికి, విజన్‌కు మధ్య జరిగే పోరాటం ఇది. చరిత్ర ఎల్లప్పుడూ నిజం వైపే ఉంటుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.

# మాజీ మంత్రి హరీశ్‌రావు గృహ నిర్బంధం

## కోకాపేటలోని ఆయన గృహం వద్ద


## భారీగా మోహరించిన పోలీసులు

**హైదరాబాద్, జనవరి 9 (తెలంగాణ వీణ):**

బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ నిర్బంధాలు కొనసాగిస్తున్నది. అక్రమ కేసులు, ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు విధిస్తూ ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకోవాలని చూస్తున్నది. ఇందులో భాగంగా సిద్దిపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత హరీశ్‌రావును పోలీసులు గృహ నిర్బంధం చేశారు. గురువారం ఉదయంమే కోకాపేటలోని ఆయన నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఇంట్లో నుంచి బయటకు రాకుండా అడ్డుకున్నారు. హరీశ్‌రావును కలవడానికి కూడా ఎవరినీ అనుమతించడం లేదు. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఏసీబీ విచారణకు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నేతలను పోలీసులు హౌస్ అరెస్టులు చేస్తున్నారు. కాగా, ఏసీబీ విచారణకు న్యాయవాదితో వెళ్లేందుకు హైకోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. రెండు రోజుల క్రితం కేటీఆర్ వెంట న్యాయవాదిని అనుమతించకపోవడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. కేటీఆర్‌ను విచారించే ఏసీబీ కార్యాలయంలో దర్యాప్తు గదికి పకనే ఉన్న గ్రంథాలయ గదిలో న్యాయవాది ఉండేందుకు అనుమతించాలని స్పష్టం చేసింది. దర్యాప్తు ప్రక్రియను ఆడియో, వీడియో రికార్డింగ్ చేయాలన్న ప్రతిపాదన పట్ల సానుకూలంగా స్పందించలేదు. గురువారం జరిగే విచారణ తీరును బట్టి అవసరమైతే పిటిషనర్ మళ్లీ కోర్టుకు రావచ్చని తెలిపింది. ఈ మేరకు జస్టిస్ కే లక్ష్మణ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 6న ఏసీబీ దర్యాప్తుకు న్యాయవాదిని వెంటబెట్టుకుని వెళ్తే పోలీసులు అనుమతించకపోవడాన్ని సవాలు చేస్తూ కేటీఆర్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై బుధవారం భోజన విరామ సమయంలో హైకోర్టు అత్యవసర విచారణ జరిపింది.

# అలా అయితే ఇండియా కూటమి ముగించండి : ఒమర్ అబ్దుల్లా

**న్యూఢిల్లీ, జనవరి 9 (తెలంగాణ వీణ):**



జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. కేవలం పార్లమెంట్ ఎన్నికల వరకే అయితే 'ఇండియా' కూటమి పొత్తును ముగించాలని సూచించారు. ఆ కూటమికి నాయకత్వం, ఎజెండా వంటివి ఏమీ లేకపోవడాన్ని ఆయన విమర్శించారు. 'ఇండియా' కూటమిలో భాగమైన ఆప్, కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేయడంపై గురువారం మీడియా అడిగిన ప్రశ్నకు ఒమర్ అబ్దుల్లా సమాధానమిచ్చారు. 'దీని గురించి నేను ఏమీ చెప్పలేను. ఎందుకంటే ఢిల్లీ ఎన్నికలతో మాకు సంబంధం లేదు. ఆప్, కాంగ్రెస్, క్షేత్రస్థాయిలో ఉన్న ఇతర పార్టీలు బీజేపీని ఎలా ఎదుర్కోవాలో నిర్ణయించుకోవాలి' అని అన్నారు. కాగా తనకు తెలిసినంత వరకు 'ఇండియా' బ్లాక్‌కు ఎలాంటి కాలపరిమితి లేదని ఒమర్ అబ్దుల్లా తెలిపారు. అయితే దురదృష్టవశాత్తు కూటమి సమావేశాన్ని నిర్వహించడం లేదని చెప్పారు. దీంతో కూటమి నాయకత్వం, ఎజెండా, ఉనికి గురించి తనకు స్పష్టత లేదని అన్నారు. 'అది (ఇండియా బ్లాక్) కేవలం పార్లమెంట్ ఎన్నికల కోసమే అయితే వారు కూటమిని ముగించాలి' అని సూచించారు.

# విద్యాశాఖ సెక్రెటరీగా సీనియర్ ఐఏఎస్ అధికారిణి యోగితా రాణా

**హైదరాబాద్,జనవరి 9 (తెలంగాణ వీణ):**

విద్యాశాఖ సెక్రెటరీగా సీనియర్ ఐఏఎస్ అధికారిణి యోగితా రాణా నియమితులయ్యారు. 2003 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రాణా.. ప్రస్తుతం సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శిగా భాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే విద్యాశాఖ సెక్రెటరీగా ఉన్న బుర్రా వెంకటేశంను రాష్ట్ర ప్రభుత్వం గతేడాది డిసెంబర్‌లో టీజీపీఎస్సీ ఛైర్మన్‌గా నియమించింది. దీంతో ఎన్ శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. తాజాగా యోగితా రాణాను సెక్రెటరీగా నియమించడంతో శ్రీధర్‌ను ఆ బాధ్యతల నుంచి విద్యాశాఖ రిలీవ్ చేసింది. కాగా, ఎన్. శ్రీధర్‌కు గనుల శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. అదేవిధంగా 2006 బ్యాచ్‌కు చెందిన కే. సురేంద్ర మోహన్‌ను రవాణా శాఖ కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలు జారీచేశారు. యోగితా రాణా.. 2003 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారిణి. 2002లో సివిల్ సర్వీసెస్‌లో మూడో ప్రయత్నంలో ఐఆర్‌టీఎస్‌కు ఎంపికయ్యారు. 2003లో సివిల్స్‌లో నాలుగో ప్రయత్నంలో ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించడంతో విశాఖ జిల్లాలో ఏడాదిపాటు శిక్షణ తీసుకున్నారు. అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్‌గా, రంపచోడవరం ఐటీడీఏ పీఓగా పనిచేశారు. ఆ తర్వాత యూఎన్‌డీపీలో మూడున్నరేండ్లు బాధ్యతలు నిర్వహించారు. 2017లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తూ 'ఈ-నామ్' అమలులో జాతీయ స్థాయిలో ప్రధాని మోదీ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు.



# తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

## మృతుల కుటుంబాలకు ముర్ము, మోడీల సంతాపం

**న్యూఢిల్లీ,జనవరి 9(తెలంగాణ వీణ):**

బుధవారం తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఘటన పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు తన హృదయపూర్వక సానుభూతిని తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆమె కోరారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో చాలా మంది మరణించారని తెలిసి బాధపడ్డాను. మృతుల కుటుంబాలకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను' అని రాష్ట్రపతి ముర్ము ఎక్స్ పై ఒక పోస్ట్‌లో తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తిరుపతి తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోవడం పట్ల సంతాపం తెలిపారు. ఈ మేరకు ఎక్స్ పై ఒక పోస్ట్‌లో ప్రధానమంత్రి కార్యాలయం ఇలా పేర్కొంది. 'ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో జరిగిన తొక్కిసలాట బాధాకరం. తమ సన్నిహితులను మరియు ప్రియమైన వారిని కోల్పోయిన వారి పట్ల నా సానుభూతి. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని నేను ప్రార్థిస్తున్నాను. బాధితులకు ఏపీ ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తోంది.' అని పేర్కొన్నారు. తిరుమల కొండలపై వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం టిక్కెట్ల కోసం బుధవారం రాత్రి వందలాది మంది భక్తులు పోటీ పడుతుండగా జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మరణించగా, డజన్ల కొద్దీ మంది గాయపడ్డారు.

# తిరుమలలో తొక్కిసలాట ఘటన దురదుష్టకరం : శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, జనవరి 9 (తెలంగాణ వీణ):**

తిరుమలలో తొక్కిసలాట ఘటన దురదృష్టకరం, బాధాకరమని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. తొక్కిసలాటలో చనిపోయిన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, టీటీడీ బోర్డుకు విజ్ఞప్తి.. ఇలాంటి ఘటనలు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసుకోవాలి. లోపాలను సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉంది. తిరుమల బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి సందర్భాల్లో అత్యధిక భక్తులు తెలంగాణ, తమిళనాడు నుంచి భారీగా తరలివచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఈ రెండు రాష్ట్రాలతో మాట్లాడి అదనపు సిబ్బందిని సమకూర్చుకోవాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. గాయపడిన వారికి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు పంపించాలని కోరుతున్నాం అని శ్రీనివాస్ గౌడ్ సూచించారు. హైదరాబాద్‌లో టీటీడీ కార్యాలయం ఉంది. ఇక్కడ బుకింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తే ఇలాంటి పరిస్థితి తలెత్తదు. టోకెన్లు దొరక్కపోయినా చాలా మంది వెళ్లడంతో తొక్కిసలాట జరిగే అవకాశం ఉంది. కాబట్టి హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో టోకెన్లు ఇవ్వాలి. తిరుమలలో తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను అనుమతించాలన్న ప్రతిపాదనను టీటీడీ బోర్డు స్వీకరించినందుకు సంతోషం. తమ వ్యాఖ్యలపై రకరకాల విమర్శలు వచ్చినప్పటికీ మేం అడిగిన దాంట్లో ధర్మం ఉందని న్యాయం చేశారు. తెలంగాణలో చాలా వరకు ప్రతి ఇంటి దైవం వెంకటేశ్వర స్వామి కాబట్టి.. దర్శనాల టోకెన్ల కోసం తెలంగాణలో కూడా కౌంటర్లు ఏర్పాటు చేయండి. తెలంగాణ భక్తులు సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.



# ఆర్ బి ఇండస్ట్రియల్ జిన్నింగ్ మిల్‌లో భారీ అగ్ని ప్రమాదం

**కుమ్రం భీం ఆసిఫాబాద్, జనవరి 9 (తెలంగాణ వీణ):**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఇందానీ ఎక్స్ రోడ్ వద్ద గల ఆర్ బి ఇండస్ట్రియల్ జిన్నింగ్ మిల్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. పత్తి లోడుతో వచ్చిన వాహననికి ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని వాహనంలోని పత్తితో పాటు మిల్లులో ఉన్న పత్తి దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# నీటి సంపులో పడి కూలీ మృతి

**జగిత్యాల,జనవరి 9 (తెలంగాణ వీణ):**

బతుకుదెరువు కోసం వలస వచ్చిన ఓ కూలీ నీటి సంపులో పడి అర్ధాంతరంగా తనువు చాలించాడు. ఈ విషాదకర సంఘటన జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మాదాపూర్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బిహార్ రాష్ట్రానికి చెందిన వలస కూలీ సచిన్ చౌదరి(38) కొద్ది రోజుల నుంచి స్థానిక శివరామకృష్ణ ఆగ్రో ఇండస్ట్రీ రైల్ మిల్లులో పని చేస్తున్నాడు. ఈ క్రమంలో అతను బాయిలర్‌కు వాడే నీటి సంపు వద్ద వద్ద కూర్చొని ఉండగా ప్రమాదవశాత్తు నీటిలో జారిపడి దుర్మరణం చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ ఆడే గజేందర్ మర్యాద పూర్వకంగా కలిసిన మోర్కండి గ్రామస్తులు

**తెలంగాణ వీణ న్యూస్ జనవరి 9 బజార్ హత్నూర్**

బజార్ హత్నూర్ మండలంలోని మోర్కండి, ఉప్పర్పల్లి గ్రామస్థులు, అడే గజెందర్ ను నేరడిగొండ లో కలిసి వారి సమస్యలను వివరించిన గ్రామస్థులు,సానుకూలంగా స్పందించి తప్పకుండా సమస్యలను పరిష్కరిస్తానని చెప్పిన ఆడే గజేందర్ కలిసిన వారిలో రాథోడ్ నందు కుమార్ తులసి ఇస్తారి దేవదాస్ దయానంద్ నాగోరావు దామోదర్ నాందేవ్ తదితరులున్నారు



## బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు ధన్యవాదాలు తెలిపిన చింతల్ బోరి గ్రామస్తులు

**తెలంగాణ వీణ న్యూస్ జనవరి 9 బజార్ హత్నూర్**

సోనాల మండలంలోని చింతల్ బోరి గ్రామస్తులు మరియు బీ ఆర్ ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను కలిసి చింతల్ బోరి గ్రామంలో హై మాస్ లైట్లు ఏర్పాటు చేయాలని విన్నవించగా ఎమ్మెల్యే తక్షణమే స్పందించి గ్రామంలో నాలుగు హైమస్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ చింతల బోరి గ్రామస్తులు గ్రామంలో హైమస్ లైట్లను ప్రారంభించడం జరిగింది ఈ కార్య క్రమం లో బీ ఆర్ ఎస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు



## ఆత్మకూరు మండల బిజెపి అధ్యక్షుడుగా ఎం.అశోక్ భూపాల్ ఎన్నిక

**తెలంగాణ వీణ న్యూస్ ప్రతినిధి**

**వనపర్తి జిల్లా.**

భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండలఅధ్యక్షుడిగా ఎం. అశోక్ భూపాల్ యాదవ్ ఎన్నిక కావడం జరిగింది. ఈ నియామక పత్రాన్ని నారాయణ పేట జిల్లా అధ్యక్షులు పడబాకుల శ్రీనివాసులు, ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచందర్ రెడ్డి చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. నాపై నమ్మకం ఉంచి నాకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర, జిల్లా, మండల పార్టీ నాయకుల అందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండె విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

### పసుపు రైతును ఆదుకునేందుకు రాజకీయాలకు అతీతంగా

# కృషి జరగాలి

## వ్యవసాయ, రైతు కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి

**తెలంగాణ వీణ న్యూస్ ప్రతినిధి**

**నిజామాబాద్ బ్యూరో**




అనేక ఒడిదుడుకులను అధిగమిస్తూ, పవిత్రమైన పసుపు పంటను సాగు చేస్తున్న రైతాంగం ఇబ్బందులను పరిష్కరించి వారిని అన్ని విధాలుగా ఆదుకునేందుకు రాజకీయాలకు అతీతంగా కృషి జరగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ, రైతు కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి అన్నారు. చైర్మన్ కోదండరెడ్డి నేతృత్వంలో వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, కె.వి.నరసింహారెడ్డి, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, ఎం.భవాని తదితరులతో కూడిన బృందం గురువారం నిజామాబాద్ జిల్లాలో పసుపు సాగు చేస్తున్న ఆర్మూర్ డివిజన్ లోని ఆయా ప్రాంతాలలో పర్యటించి క్షేత్రస్థాయిలో నెలకొని ఉన్న పరిస్థితులను పరిశీలించారు. పసుపు రైతులను కలిసి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, కొండా లక్ష్మణ్ బాపూజీ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ రాజిరెడ్డి తదితరులతో కలిసి పసుపు రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు, ట్రేడర్లు, వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు, శాత్రవేత్తలు, స్పైసెస్ బోర్డు అధికారులు తదితర వర్గాల వారితో అవగాహన సదస్సు నిర్వహించారు. సుగంధ ద్రవ్యాల బోర్డు ఆధ్వర్యంలో జిల్లాలో నెలకొల్పిన స్పైసెస్ బోర్డు ద్వారా పసుపు రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న తోడ్పాటు గురించి సంబంధిత అధికారులు వివరించగా, ఆ సమాచారాన్ని క్షేత్రస్తాయిలోని ప్రతి పసుపు రైతుకు తెలిసేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని చైర్మన్ కోదండరెడ్డి సూచించారు. కాగా, ఒకే రకమైన నాణ్యత కలిగిన పసుపు పంటకు స్థానికంగా తక్కువ ధర చెల్లిస్తుండగా, పక్కనే ఉన్న మహారాష్ట్రలో అధిక ధరకు కొనుగోలు చేస్తున్నారని సదస్సులో పాల్గొన్న పసుపు రైతులు చైర్మన్ దృష్టికి తెచ్చారు. స్థానికంగా కూడా కర్క్యుమిన్ ఆధారిత పసుపు మార్కెట్ ను అందుబాటులోకి తేవాలని, అధిక దిగుబడిని అందించే నాణ్యమైన వంగడాలను అందించాలని, పసుపును ఉడికించేందుకు ఎలక్ట్రిక్ బాయిలర్లు, పాలిషింగ్ యంత్రాలను రాయితీపై అందించాలని, మార్కెట్ యార్డులో దళారీ వ్యవస్థ లేకుండా చేయాలని, పసుపు పంటకు ధర నిలకడగా ఉండేలా చూడాలని రైతులు కమిషన్ ను కోరారు. కూలీల కొరత నెలకొని పెట్టుబడి ఖర్చులు గణనీయంగా పెరిగిన నేపధ్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను వ్యవసాయంతో అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తదితరులు సైతం సదస్సులో పాల్గొని పసుపు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి మాట్లాడుతూ, పసుపు రైతులు ప్రస్తావించిన అంశాలను, క్షేత్రస్థాయి పర్యటనలో తాము పరిశీలించిన విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. రాష్ట్ర రైతాంగానికి న్యాయం జరగాలని, సాగు రంగం లాభాల బాటలో పురోగామించాలనే కృతనిశ్చయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధరణి సమస్యల అధ్యయనం కోసం కమిటీని నియమించి, కొత్త రెవెన్యూ చట్టం అమలులోకి తెస్తున్నారని గుర్తు చేశారు. పసుపు సాగులో ప్రముఖ పాత్రను పోషించే నిజామాబాద్ జిల్లా రైతులు పంట సాగులో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, శుభకార్యాలలో, ఔషధాలలో, సౌందర్య సాధనాలలో వినియోగించే పవిత్రమైన పసుపు పంటను సాగు చేసే అన్నదాత ఇక్కట్లకు లోనవుతుండడం విచారకరమన్నారు. వారిని ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఎంతైనా ఉందన్నారు. రైతులు కూలీల కొరతను అధిగమించేలా వారికి సరైన ప్రత్యామ్నాయాలు చూపేందుకు ఉద్యానవన, వ్యవసాయ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు చొరవ చూపాలన్నారు. ముఖ్యంగా ఆధునిక యంత్రీకరణ విధానాలను రైతుకు చేరువ చేయాలని సూచించారు. ఒకే రకమైన నాణ్యత కలిగిన పసుపు పంటకు పొరుగున ఉన్న మహారాష్ట్రలో ఎక్కువ ధర, స్థానికంగా తక్కువ ధర లభిస్తోంది అంటే ఎక్కడో లోపం ఉన్నట్టు తెలుస్తోందని, అలాంటి వాటిని సరిచేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. మార్కెట్ యర్డులలో దళారి వ్యవస్థ లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సదస్సులో అదనపు కలెక్టర్ అంకిత్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, అధిక సంఖ్యలో పసుపు రైతులు పాల్గొన్నారు. అంతకుముందు సదస్సులో పాల్గొనేందుకు కలెక్టరేట్ కు చేరుకున్న వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డికి జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

## క్రీడలతో శారీరక దృఢత్వం,మానసిక ప్రశాంతత

### - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**తెలంగాణ వీణ న్యూస్ ఆదిలాబాద్ :**

అనునిత్యం పోలీసు విధులలో నిమగ్నమైన జిల్లా పోలీసులకు క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత పొందొచ్చని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.పోలీసులకు ఆటవిడుపుగా జిల్లా పోలీసు వార్షిక క్రీడలలో భాగంగా గురువారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని పరేడ్ మైదానంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ గౌస్ ఆలం,ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ పాల్గొని పోలీసు క్రీడలను ప్రారంభించారు.అంతకు ముందు ఐదు బృందాలుగా ఉన్న డీఏఆర్ ఈగల్స్,క్యూఆర్టీ విక్టర్స్,ఆదిలాబాద్ స్ట్రైకర్స్,ఉట్నూర్ చాలెంజర్స్,హెడ్జీ హంటర్స్ లుగా విడిగా చక్కటి పరేడ్ ను నిర్వహించారు.ముఖ్య అతిథులకు పోలీసులు గౌరవ వందనం చేయగా,అనంతరం జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ స్పోర్ట్స్ జెండాను ఆవిష్కరించి,శాంతి కపోతాలను,బెలూన్లను గాలిలోకి ఎగుర వేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడలను ఆడుతూ మానసిక,శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని, ఇలాంటి క్రీడా పోటీలలోనే ప్రతి ఒక్కరి ప్రతిభ బయటికి కనిపిస్తుందని అన్నారు.క్రీడలలో గెలుపోటములు సహజమని,ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో పోటీలలో పాల్గొనాలని కోరారు.తర్వాత జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు అనునిత్యం వివిధ రకాలైన విధులలో నిమగ్నమై ఉంటారని, విధుల్లో ఎదుర్కొనే ఒత్తిడిని మరచిపోతూ ఉల్లాసంగా,ఉత్సాహంగా ఆనందోత్సహాల మధ్య వార్షిక క్రీడల పోటీలలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీ బి సురేందర్రావు,ఉట్నూర్ ఏఎస్పీ కాజల్,డీఎస్పీలు పోతారం శ్రీనివాస్,ఎల్.జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీలో విద్యార్థినీలకు ఆరోగ్య పరీక్షలు

**తెలంగాణ వీణ న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో ప్రత్యేక అధికారి శ్రీలత ఆధ్వర్యంలో వైద్యాధికారి గీతాంజలి, విద్యార్థినీలకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఈఓ ఎస్ యాదగిరి, పిహెచ్ఎన్ జ్యోతి, హెచ్ఎస్ ఎలగొండమ్మ ఎఎన్ఎం పీ.రేణుక పాల్గొన్నారు.



## ఇరుముడితో శబరిమలైకి తరలిన మాలధరులు

**తెలంగాణ వీణ న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు గణేష్ జోషి, గురుస్వామి జైపాల్, భూస చింటూ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఇరుముడితో అయ్యప్ప మాలధరులు, శబరిమలై యాత్రకు బస్సులో బయలుదేరారు



# మీడియాలో వస్తోన్న వార్తలతో మానసిక వేదనకు గురౌతున్నాసోషల్ మీడియాలో పోస్తులపై చాహల్ భార్య ధనశ్రీ

టీమిండియా స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ ధనశ్రీ వర్మ విడాకులు తీసుకోబోతున్నారంటూ గత కొంత కాలంగా ప్రచారం సాగుతోన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజా ధనశ్రీ పెట్టిన ఓ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇంతకీ ఆమె ఏం చెప్పిందంటే చాహల్ – ధనశ్రీవర్మ 2020లో వివాహబంధంలోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. అయితే గత కొన్ని రోజులుగా చాహల్, ధనశ్రీ దంపతులు విడిపోతున్నారంటూ మీడియాలో వార్తలు జోరుగా ప్రచారం అవుతున్నాయి. ఎందుకంటే వీరిద్దరూ ఒకరి నొకరు ఇన్‌స్టాగ్రామ్‌లో అన్ ఫాలో చేసుకోవడంతో పాటు చాహల్ తన ఖాతా నుంచి భార్య ఫొటోలను తొలగించడంతో ఈ ఊహగానాలు మరింత ఎక్కువయ్యాయి. వాస్తవానికి చాహల్ జంట సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉంటుంది. కానీ ఆ తర్వాత ఈ జంట పెట్టిన పోస్టులు అభిమానులను గందర గోళానికి గురి చేశాయి. దీంతో వీరిద్దరు విడాకులు తీసుకోబోతున్నారంటూ వార్తలు గట్టిగా వచ్చాయి. ఈ క్రమంలోనే దీనిపై స్పందించిన చాహల్, తాము విడిపోవడం లేదని స్పష్టత ఇచ్చాడు. కానీ మళ్లీ వీరిద్దరి మధ్య ఏమైందో స్పష్టంగా తెలీదు కానీ, ఈ జంట చేసిన కొన్ని చర్యల వల్ల వీరి విడుపోతున్నారనే ప్రచారం మరోసారి మొదలైంది. ఈ క్రమంలోనే తాజాగా ధనశ్రీ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. కొన్ని రోజులుగా మీడియాలో వస్తోన్న వార్తల వల్ల తాను మానసిక వేదనకు గురౌతున్నట్లు ఆవేదన వ్యక్తం చేసింది. "గత కొద్ది రోజులుగా నేను, నా ఫ్యామిలీ కఠినమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నాం. నిజా నిజాలు తెలుసుకోకుండానే అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. నాపై ద్వేషం కలిగేలా సోషల్ మీడియాలో ట్రోల్స్ చేస్తున్నారు. నిజంగా ఈ విషయం నన్ చాలా బాధిస్తోంది. ఈ స్థాయికి రావడానికి నేను ఎన్నో ఏళ్లుగా శ్రమిస్తున్నాను. నేను మౌనంగా ఉన్నానంటే దానర్థం బలహీనంగా ఉన్నట్లు కాదు. సోషల్ మీడియాలో నెగటివిటీ ఉన్నప్పటికీ ఇతరులపై కరుణ చూపాలంటే ధైర్యం ఎంతో అవసరం. నేను వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని విలువలతో ముందుకు సాగుతున్నాను. ఎప్పటికైనా నిజమే విజయం సాధిస్తుంది. దాన్ని సమర్థించుకోవాల్సిన అవసరం లేదు" అని ధనశ్రీ ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టింది.



# ఒకే ఓవర్ లో 7 ఫోర్లతో రాణించిన నారాయణ్ జగదీశన్



తమిళనాడు ఓపెనర్, చెన్నై సూపర్ కింగ్స్ మాజీ బ్యాటర్ నారాయణ్ జగదీశన్ మరోసారి వార్తల్లో నిలిచాడు. ప్రస్తుతం జరుగుతోన్న విజయ్ హజారే ట్రోఫీలో తన అద్భుతమైన ప్రదర్శనతో క్రికెట్ అభిమానులను ఆకట్టుకున్నాడు. రాజస్థాన్ తో జరిగిన మ్యాచ్ లో జగదీశన్ ఒకే ఓవర్ లో వరుసగా 6 ఫోర్లు బాది అందర్నీ ఆశ్చర్యపరిశాడు. బరోడా వేదికగా ఈ ప్రీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఈ పోరులో తొలి ఇన్నింగ్స్ లో రాజస్థాన్ 267 పరుగులు చేసింది. అనంతరం 268 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన తమిళనాడు జట్టులో జగదీశన్ స్టన్నింగ్ పెర్ ఫార్మెన్స్ చేశాడు. రాజస్థాన్ పేసర్ అమన్ సింగ్ షెకావత్ వేసిన రెండో ఓవర్ లో 29 పరుగులు చేశాడు. ఈ ఓవర్ లో తొలి బంతి వైడ్ వేయగా అది బౌండరీ వెళ్లింది. అలా వైడ్ డెలివరీ బౌండరీతో మొదలైన ఈ ఓవర్ లో జగదీశన్ ఆధిపత్యం ప్రదర్శిస్తూ వరుసగా ఆరు ఫోర్లు బాదేశాడు. ఈ క్రమంలోనే కేవలం 33 బంతుల్లో 9 ఫోర్ల సాయంతో హాఫ్ సెంచరీ మార్క్ ను కూడా టచ్ చేశాడు. మొత్తంగా 52 బంతుల్లో 10 బౌండరీల సాయంతో 65 పరుగులు చేశాడు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. కాగా, తమిళనాడు వికెట్‌కీపర్, ఓపెనర్ అయిన జగదీశన్ 2018 నుంచి 2022 వరకు ధోనీ గైడెన్స్ లో చెన్నై సూపర్ కింగ్స్‌కు ప్రాతినిథ్యం వహించాడు. లిస్ట్–ఏ క్రికెట్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోర్ (277) చేసిన రికార్డు ను తన పేరిట రాసుకున్నాడు జగదీశన్. ఇతడిని 2023 ఐపీఎల్ ఆక్షన్ లో కోల్ కతా నైట్ రైడర్స్ జట్టు రూ. 90 లక్షలకు దక్కించుకుంది. ఇక 2024, 2025 సీజన్ లో జగదీశన్‌ను కొనుగోలు చేసేందుకు ఏ ఫ్రాంచైజీ కూడా ఆసక్తి చూపలేదు. మొత్తంగా ఐపీఎల్‌లో 13 మ్యాచ్‌లు ఆడిన జగదీశన్ 110.20 స్ట్రైక్ రేట్ తో 162 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఇక తాజాగా జరిగిన మ్యాచ్ విషయానికొస్తే, మొదట బ్యాటింగ్ కు దిగిన రాజస్థాన్ 47.3 ఓవర్లలో 267 పరుగులకు ఆలౌట్ అయింది. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఐదు వికెట్లు పడగొట్టి రాజస్థాన్‌ను గట్టిగా అడ్డుకున్నాడు. రాజస్థాన్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్ అభిజీత్ తోమర్ (125 బంతుల్లో 111 బీ 12 ఫోర్లు, 4 సిక్సర్లు) శతకంతో, సారథి మహిపాల్ లోమ్రార్ (49 బంతుల్లో 60బీ 3 ఫోర్లు, 4 సిక్సర్లు) హాఫ్ సెంచరీతో మెరిశారు.

# ఇంగ్లండ్ సిరీస్‌తో జట్టులోకి షమీ రీఎంట్రీ! వైద్య బృందం పర్యవేక్షణలో షమీ

టీమ్?ఇండియా అభిమానులకు గుడ్ న్యూస్. ఛాంపియన్స్ ట్రోఫీ కంటే ముందు జరిగే ఇంగ్లండ్?తో వన్డే సిరీస్?కు టీమ్?ఇండియా పేసర్ మహ్మద్ షమీ అందుబాటులో ఉంటాడని తెలుస్తోంది. 2023 నవంబరులో జరిగిన ప్రపంచకప్ ఫైనల్ తర్వాత జట్టుకు దూరంగా షమీ ఇంగ్లండ్?తో సిరీస్?తో రీఎంట్రీ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా, ఫిబ్రవరి 6 నుంచి భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. కుడి మడమకు శస్త్రచికిత్స చేయించుకున్న షమీని నేషనల్ క్రికెట్ అకాడమీ వైద్య బృందం నిశితంగా పరిశీలిస్తోందని సమాచారం. మడమ గాయం నయమైనా, మోకాలిలో స్వల్ప వాపు ఉండటం వల్లే బోర్డర్–గావస్కర్ ట్రోఫీకి అతడ్ని ఎంపిక చేయలేదట. షమీ పూర్తిగా గాయం నుంచి కోలుకుంటే ఇంగ్లండ్?తో జరిగే వన్డే సిరీస్, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఎంపిక చేసే జట్టులో అతడికి చోటు దక్కనున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్?సీఏ) వైద్య బృందం నిశిత పరిశీలనలో షమీ ఉన్నాడు. షమీతో నిత్యం ఒక ఎన్?సీఏ ఫిజియో లేదా ట్రైనర్ ఉంటున్నారట. రాజ్?కోట్?లో జరిగిన సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో ఆడినప్పుడు కూడా షమీతో ఫిజియో వెళ్లారట. ఇంగ్లండ్ తో జరిగే వన్డేలు, టీ20 సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీకి జట్టును ఎంపిక చేయడానికి జనవరి 12న బీసీసీఐ సెలక్షన్ కమిటీ సమావేశం కానుంది. జనవరి 22–ఫిబ్రవరి 2 వరకు ఇంగ్లాండ్?తో భారత్ 5 టీ20లు ఆడనుంది. ఆ తర్వాత 3 వన్డేలు ఆడనుంది. టీమ్?ఇండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీ దాదాపు 417 రోజులుగా అంతర్జాతీయ క్రికెట్?కు దూరంగా ఉన్నాడు. చివరిగా వన్డే వరల్డ్?కప్ 2023లో ఆడాడు. మెగా టోర్నీలో చీలమండ గాయమవ్వడం వల్ల లండన్ వెళ్లి శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఆ తర్వాత కోలుకొని ఫిట్ నెస్ సాధించి దేశవాళీ క్రికెట్ ఆడటం మొదలుపెట్టాడు. నిజానికి బోర్డర్–గవాస్కర్ ట్రోఫీకి షమీని ఎంపిక చేయాలని సెలక్టర్లు భావించారు. కానీ, మోకాలిలో వాపు రావడం వల్ల పక్కన పెట్టాల్సి వచ్చింది. ఆ తర్వాత క్రమంగా కోలుకోవడం వల్ల త్వరలో జరగబోయే ఇంగ్లండ్? సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీకి షమీని సెలక్టర్లు పరిగణలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.



# అన్ని ఫార్మాట్లలో బుమ్రానే బెస్ట్

## ఆసీస్ మాజీ కెప్టెన్ క్లార్క్ ప్రశంసలు

బోర్డర్– గావస్కర్ ట్రోఫీని భారత్ చేజార్చుకున్నప్పటికీ, టీమ్?ఇండియా పేసర్ జస్ప్రీత్? బుమ్రా అద్భుత సూపర్ పెర్ఫామెన్స్?తో ఆకట్టుకున్నాడు. ఈ సిరీస్?లో మొత్తం 32 వికెట్లు తీసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచిన అతడిపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో ఆసీస్ మాజీ కెప్టెన్ మైఖేల్ క్లార్క్ కూడా బుమ్రాపై ప్రశంసలు కురిపించాడు. అన్ని ఫార్మాట్లలో అత్యుత్తమ బౌలర్ బుమ్రా అని కొనియాడాడు. బోర్డర్– గావస్కర్ ట్రోఫీ ముగిసిన తర్వాత బుమ్రా పెర్ఫామెన్స్ గురించి తాను ఆలోచించానని క్లార్క్ తెలిపాడు. అన్ని ఫార్మాట్లలో బుమ్రానే అత్యుత్తమ బౌలర్ అని అభిప్రాయపడ్డాడు. "చాలా మంది గొప్ప ఫాస్ట్ బౌలర్లు నాకు తెలుసు. గ్లెన్ మెక్‌గ్రాత్, ఆంబ్రోస్ లాంటి వారు ఉన్నా, వారు టీ20 ఫార్మాట్లో ఆడలేదు. అందుకే నేను బుమ్రా పేరు చెబుతున్నాను. ఎలాంటి పరిస్థితుల్లోనైనా, ఎలాంటి ఫార్మాటైనా బుమ్రా అదరగొడతాడు. అదే అతడిని గొప్ప బౌలర్‌గా మార్చింది. బుమ్రా జట్టులో ఉంటే సిడ్నీ టెస్టు భారత్ గెలుస్తుందని నేను అనుకున్నాను. టీమ్‌ఇండియాలోని ఇతర బౌలర్ల కంటే బుమ్రా చాలా మెరుగ్గా ఉన్నాడు." అని క్లార్క్ బుమ్రా ప్రశంసలతో ముంచెత్తాడు. బుమ్రాపై ఆసీస్ మాజీ కెప్టెన్ ఆరోన్ ఫించ్ సైతం ప్రశంసలు కురిపించాడు. బోర్డర్– గావస్కర్ ట్రోఫీలో భాగంగా జరిగిన సిడ్నీ టెస్టులో ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ లో గాయం కారణంగా బుమ్రా మైదానంలోకి దిగలేదు. ఒకవేళ అతడు బౌలింగ్ చేసి ఉంటే పరిస్థితి ఇంకోలా ఉండేదని ఫించ్ అభిప్రాయపడ్డాడు. 'సిడ్నీ టెస్టు చివరి ఇన్నింగ్స్ లో బుమ్రా బౌలింగ్ చేసి ఉంటే ఆస్ట్రేలియా పరిస్థితి ఎలా ఉండేది? ఆసీస్ గెలిచింది కానీ, పరిస్థితి అనుకున్నదానికంటే క్లిష్టంగా మారేది" అని ఫించ్ పేర్కొన్నాడు.బోర్డర్–గావస్కర్ ట్రోఫీలో భారత పేసర్ 5 టెస్టుల్లో 32 వికెట్లు తీశాడు. దీంతో అతడిని 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు దక్కింది. అలాగే రెండు టెస్టులకు టీమ్?కు సారథ్యం వహించిన బుమ్రా ఒక గెలుపును జట్టుకు అందించాడు. ఈ క్రమంలో బుమ్రా బౌలింగ్?తో పాటు కెప్టెన్సీపై కూడా పలువురు ప్రశంసలు కురిపించారు. కాగా, బోర్డర్– గావస్కర్ ట్రోఫీని 1–3 తేడాతో భారత్ చేజార్చుకుంది.



# ఛాంపియన్స్ ట్రోఫీకి దూరం కానున్న ఆసీస్ కీలక ప్లేయర్

టీమిండియాపై బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో విజయం సాధించిన ఆస్ట్రేలియా జట్టుకు బ్యాడ్ న్యూస్ అందింది. జట్టులోని కీలక ప్లేయర్.. త్వరలోనే ప్రారంభం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీకి దూరం కానున్నట్లు తెలిసింది. అతడెవరంటే? ఇటీవలే ముగిసిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో విజయం సాధించి ప్రస్తుతం ఫుల్ జోష్ మీదుంది ఆస్ట్రేలియా జట్టు. అయితే ఇప్పుడా జట్టుకు ఓ షాక్ తగిలింది! ఆ జట్టు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ఛాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులో ఉంటాడా లేదా అనేది అనుమానంగా మారింది. తాజాగా ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డ్.. లంకతో జరగబోయే రెండు టెస్ట్ మ్యాచుల సిరీస్ కోసం జట్టును ప్రకటించింది. ఇందులో కమిన్స్ పేరు లేదు. వ్యక్తిగత కారణాలతో అతడు అందుబాటులో ఉండట్లేదని తెలిపింది. ఎందుకంటే లంకతో సిరీస్ జరిగే సమయానికి కమ్మిన్స్ భార్యకు రెండో డెలివరీ అయ్యే అవకాశం ఉంది. దీంతో పాటే కమ్మిన్స్ కు ప్రస్తుతం చీలిమండ గాయమైంది. ఈ విషయాన్ని ఆస్ట్రేలియా చీఫ్ సెలక్టర్ జార్జ్ బెలీ చెప్పాడు. కమిన్స్ కు త్వరలోనే గాయం తీవ్రత తెలుసుకోవడానికి స్కానింగ్ చేస్తారని చెప్పుకొచ్చాడు. దీంతో, ప్యాట్ కమిన్స్ ఛాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులో ఉంటాడా లేదా అనేది ప్రస్తుతం అనుమానంగా మారింది. ఎందుకంటే గాయం తీవ్రత ఎక్కువ ఉంటే అతడు ఈ మెగా టోర్నీకి దూరమయ్యే అవకాశం ఉందని ఇంగ్లీష్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. "కమిన్స్ కు స్వల్ప స్థాయిలో చీలమండ గాయమైంది. నాకు తెలిసి వచ్చే వారం అతడు స్కానింగ్ కు వెళ్తాడు. రిపోర్ట్ లో అతడి గాయం తీవ్రతపై ఓ స్పష్టత వస్తుంది. అయితే ఛాంపియన్స్ ట్రోఫీలో అతడు పాల్గొంటాడా లేదా అనేది ప్రస్తుతం కచ్చితంగా చెప్పలేం. స్కానింగ్ రిపోర్ట్ వచ్చే వరకు ఎదురు చూడాల్సిందే." అని అన్నాడు. కాగా, ఆస్ట్రేలియా జట్టు ఛాంపియన్స్ ట్రోఫీలో గ్రూప్ బీలో ఉంది. ఈ కేటగిరీలో అఫ్గానిస్థాన్, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా జట్లు ఉన్నాయి. ఈ మెగా టోర్నీలో ఆస్ట్రేలియా తన తొలి మ్యాచ్ ను ఫిబ్రవరి 22న లాహోర్ లోని గడాఫీ స్టేడియంలో ఇంగ్లాండ్ తో తలపడనుంది.



# ఎమర్జెన్సీ విషయంలో నేను చేసిన పెద్ద తప్పు అదే : కంగనా

బాలీవుడ్ క్వీన్, మండి ఎంపీ కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఎమర్జెన్సీ' . 1975-77 నాటి ఎమర్జెన్సీ పరిస్థితుల నేపథ్యంలో తెరకెక్కించిన ఈ సినిమాలో కంగనా రనౌత్.. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పాత్రను పోషించింది. ఆమె దర్శకురాలు కూడా. ఎప్పుడో విడుదల కావాల్సిన ఈ చిత్రం.. పలు వివాదాల కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. అయితే, ఎట్టకేలకు తాజాగా ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. జనవరి 17న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో కంగనా రనౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చిత్రం విషయంలో తాను కొన్ని తప్పుడు నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఎమర్జెన్సీ చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయకుండా ఉండాల్సిందని.. అది తాను చేసిన పెద్ద తప్పు అని వ్యాఖ్యానించారు. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇవ్వడానికి నిరాకరించడం, సినిమా విడుదల ఆలస్యం కావడం వల్ల తాను చాలా బాధపడ్డట్లు తెలిపింది. డైరెక్ట్‌గా ఓటీటీలోకి వెళ్లుంటే మంచి డీల్ దొరికేదని అభిప్రాయపడ్డారు. అప్పుడు సెన్సార్ బాధలు కూడా ఉండేవి కావన్నారు. అంతేకాకుండా ఈ చిత్రానికి దర్శకత్వం వహించాలనుకోవడం తాను చేసిన మొదటితప్పుగా కంగన చెప్పుకొచ్చారు. ఇందిరా గాంధీ మూడు పర్యాయాలు ప్రధానిగా చేశారని.. ఆ సమయంలో ఎన్నో ఘటనలు చేటుచేసుకున్నట్లు గుర్తు చేశారు. గతంలో ఇందిరా గాంధీపై 'కిస్సా కుర్సీ కా' మూవీ వచ్చిందని కంగన తెలిపారు. ఆ చిత్రాన్ని ఎవరూ చూడలేదని.. అందుకు కారణం రిలీజ్ కాకుండానే ఆ చిత్రాన్ని బ్యాన్ చేశారన్నారు. ఆ చిత్రానికి సంబంధించిన ఫైల్స్ కూడా దగ్ధం చేసినట్లు చెప్పారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఇందిరా గాంధీపై ఏ ఒక్కరూ సినిమా తీసే ధైర్యం చేయలేదన్నారు. ఇప్పుడు ఈ సినిమా చూశాకా నేటి తరం వారికి ఇందిరా గాంధీ మూడుసార్లు ప్రధాని ఎలా అయ్యారో తెలుస్తుందని చెప్పుకొచ్చారు.





# సెట్‌లో బాలకృష్ణను హత్తుకొని ఏడ్చిన చిన్నారి

నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109గా బాబీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. కాగా ఈ సినిమా చివరి రోజు షూటింగ్‌లో భావోద్వేగపూరిత సన్నివేశం చోటుచేసుకుంది. డాకు మహారాజ్‌లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించిన వేద అగర్వాల్ తన నానాజీ (బాలకృష్ణ)కు వీడ్కోలు పలికే సమయం రావడంతో ఎమోషనల్ అయింది. కన్నీళ్లు పెట్టుకుంటున్న వేదను దగ్గరకు తీసుకొని ఓదార్చాడు బాలకృష్ణ. సెట్స్‌లో నటీనటుల మధ్య ఎలాంటి అనుబంధం ఉంటుందో కండ్లకు కట్టినట్టు చూపించే ఈ సీన్‌ను చూసి అక్కడున్నవాళ్లంతా భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో ఊర్వశి







# శ్రద్ధాకపూర్ న్యూ హెయిల్ స్టైయిల్

తెలుగులో సూపర్ క్రేజ్‌తోపాటు మంచి ఫ్యాన్ బేస్ ఉన్న భామల్లో టాప్‌లో ఉంటుంది బాలీవుడ్ నటి శ్రద్ధాకపూర్. ప్రభాస్‌తో కలిసి నటించిన సాహెూ చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది. శ్రద్ధాకపూర్ ఓ వైపు గ్లామరస్ రోల్స్ చేస్తూనే మరోవైపు నటనకు ఆస్కారమున్న పాత్రల్లో నటిస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుంటుంది. గతేడాది స్త్రీ 2 సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. ఈ భామ నెట్టింట ఎంత చురుకుగా ఉంటుందో తెలిసిందే. తాజాగా శ్రద్ధాకపూర్ న్యూ హెయిర్ కట్ చేయించుకుంది. సెలూన్‌లో హెయిర్ స్టైల్ సెట్ చేయించుకున్న తర్వాత సెల్ఫీ దిగింది శ్రద్ధాకపూర్ . కొత్త సంవత్సరం.. కొత్త జుట్టు.. అంటూ న్యూ హెయిర్ స్టైల్‌కు క్యాప్షన్ ఇచ్చింది. ఇప్పుడీ స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇంతకీ శ్రద్ధాకపూర్ ఇలా కొత్త హెయిర్ స్టైల్ చేయించుకోవడం వెనుక సీక్రెట్ ఏమైనా ఉందా..? అంటూ తెగ చర్చించుకుంటున్నారు మూవీ లవర్స్. స్త్రీ 2 తర్వాత శ్రద్ధాకపూర్ నుంచి కొత్త సినిమా ప్రకటన రావాల్సి ఉంది.ఞ

## ఆశక్తి రేకిస్తున్న అనూ ఇమ్మాన్యుయేల్ లుక్

మజ్ను సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలుకరించింది అనూ ఇమ్మాన్యుయేల్. తెలుగులో గోపీచంద్, అల్లు అర్జున్, పవన్ కల్యాణ్, రవితేజ లాంటి స్టార్ హీరోలతో సినిమాలు చేసిన ఈ యూనెటెడ్ స్టేట్స్ భామ పాపులర్ సినిమాటోగ్రఫర్ ఆండ్రీవ్ బాబు దర్శకత్వంలో సినిమాను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ చిత్రానికి బూమరాంగ్ టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. చీకట్లో ఉన్న ఓ ఇంటి ముందు డెడ్‌బాడీలు కనిపిస్తుండగా.. ఓ వ్యక్తి వాటి మధ్యలో నుంచి కుక్కను పట్టుకుని వస్తుండటం చూడొచ్చు. మరోవైపు అనూ ఇమ్మాన్యుయేల్ షాకింగ్‌లో ఉన్నట్టు కనిపిస్తుంది. మొత్తానికి ఈ సారి ఏదో సస్పెన్స్ స్టోరీతో పక్కా హిట్ కొట్టేందుకు రెడీ అవుతుందని అర్థమవుతోంది. ఈ చిత్రంతో ఆండ్రీవ్ బాబు దర్శకుడిగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఆండ్రీవ్ బాబు ఈ చిత్రానికి కెమెరామెన్‌గా కూడా పనిచేస్తుండటం విశేషం. యూనిక్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ మూవీలో శివ కందుకూరి లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. వెన్నెల కిశోర్, వైవా హర్ష ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని బిగ్ మూవీ మేకర్స్ లిమిటెడ్, మై3 ఆర్ట్స్ బ్యానర్లపై లండన్ గణేశ్, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి ఊట్ల నిర్మిస్తున్నారు. సితార ఫిలిమ్స్ లిమిటెడ్ లైన్ ప్రొడక్షన్ పనులు చూసుకోనుంది.రెండు స్టోరీ లైన్స్ ఆధారంగా కర్మ థీమ్‌తో సమాంతరంగా థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు మేకర్స్ ఇప్పటికే తెలియజేశారు. లండన్‌లోని అందమైన లొకేషన్లలో కొనసాగుతోంది. ఆండ్రీవ్ బాబు రామ్ నటించిన కందిరీగ, ఎందుకంటే ప్రేమంటే, సాయి దుర్గ తేజ్ నటించిన తేజ్ ఐ లవ్ యూ చిత్రాలకు సినిమాటోగ్రఫర్‌గా పనిచేశాడు.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part  Without Written